సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 | సంచిక: 145

పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | శనివారం 23 మే 2026

Published from Hyderabad, Vijayawada.


## కాంగోలో ఎబోలా వైరస్ వేగంగా విస్తరిస్తోంది

- కాంగోలో ఆందోళనకరంగా ఎబోలా వ్యాప్తి
- మహమ్మారి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం
- ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ అధనోమ్ వెల్లడి



న్యూఢిల్లీ,మే22(సాక్ష్యం): ఆఫ్రికా దేశమైన కాంగోలో ఎబోలా వ్యాప్తిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) చీఫ్ టెడ్రోస్ అధనోమ్ కీలక ప్రకటన చేశారు. కాంగోలా ఎబోలా వైరస్ వేగంగా విస్తరిస్తోందని తెలిపారు. కాంగోలో ఎబోలా వైరస్ ప్రమాద అంచనాను హై నుంచి వెరీ హైకు సవరిస్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా 3 లో..



## గ్రీన్‌కార్డ్ నిబంధనలు కఠినతరం

న్యూఢిల్లీ,మే22(సాక్ష్యం): అమెరికాలో గ్రీన్‌కార్డ్ పొందాలనుకునే విదేశీయులపై అమెరికా ప్రభుత్వం కొత్త కఠిన నిబంధనలు అమలు చేయనుంది. తాత్కాలిక వీసాలతో అమెరికాలో ఉన్నవారు అక్కడే స్థిర నివాస హోదా పొందేందుకు చేసే 'అడ్జస్ట్మెంట్ ఆఫ్ స్టేటస్' ప్రక్రియను ఇకపై పరిమితం చేస్తూ కొత్త పాలసీ మెమో జారీ చేసింది. మిగతా 2 లో..



## వివాదంగా త్రిభాషా విధానం

**మూడు భాషలు తప్పనిసరి చేయడంపై సవాల్**
**సుప్రీంలో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు**

న్యూఢిల్లీ,మే22(సాక్ష్యం): సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తొమ్మిదో తరగతి విద్యార్థులకు మూడు భాషల బోధనను తప్పనిసరి చేస్తూ తీసుకువచ్చిన నూతన విద్యా విధానం మిగతా 2 లో..



## ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

**బిఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దుచేస్తాం**
**మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక**

హైదరాబాద్,మే22(సాక్ష్యం): బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ మిగతా 2 లో..

# పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా?

- మిగతా వారికి కూడా ఈ ప్రయోజనం అందవద్దా?
- కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను
- ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా
- ఐఎఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,మే22(సాక్ష్యం): రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, మిగతా 3 లో..



## అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతం

**చాందీపూర్,మే22(సాక్ష్యం):** స్వల్పశ్రేణి లక్ష్యాలను ఛేదించే అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని చాందీపూర్‌లోనున్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి వ్యూహాత్మక దళాల కమాండ్ (ఎస్ఎఫ్‌సీ) ఆధ్వర్యంలో శుక్రవారంనాడు ఈ క్షిపణ పరీక్ష జరిగింది. ఉపరితలం నుంచి ఉపరితలం పైకి దాడి చేసే స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణి పరీక్షను ఎస్ఎఫ్‌సీ విజయవంతంగా ప్రయోగించి నట్టు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షతో అన్ని కార్యాచరణ, సాంకేతిక పరిమితులను విజయవంతంగా ధ్రువీకరించినట్టు పేర్కొంది. గత ఏడాది జూలైలోనూ ఇదేతరహా పరీక్షను డీఆర్‌డీఓ విజయవంతంగా నిర్వహించింది. ఈ క్షిపణి 700 నుంచి మిగతా 2 లో..

భానుడి సెగలకు రాష్ట్రం అల్లాడిపోతోంది. ఎండ తీవ్రత ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఆరు బయట కాలు పెట్టడానికి ప్రజలు వణుకుతున్న పరిస్థితి నెలకొనగా, రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బతో గురువారం ఒక్కరోజే 22 మంది మరణించారు. మృతుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 9 మంది ఉండగా, ఎండ వేడిమికి జనం భయాందోళనకు గురవుతున్నారు. నేడు, రేపు పలు ప్రాంతాల్లో వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

# అగ్ని గోళంలా భానుడు



- రికార్డు స్థాయిలో 46.5 డిగ్రీలు నమోదు
- ఏపీ, తెలంగాణలో యాభై మందికి పైగా మృతి
- అదక ఉష్ణోగ్రతలతో జనజీవనం అస్తవ్యస్తం
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిప్పుల కొలిమి
- రాబోయే నాలుగు రోజులు అత్యంత కీలకం

హైదరాబాద్,మే22(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల్లో సూరీడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురుస్తోంది. ఈ దెబ్బకు ప్రజలు విలవిలలాడిపోతున్నారు. గత 24 గంటల్లోనే వడదెబ్బ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. ఎన్నడూ లేని విధంగా మే నెలలో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో శుక్రవారం ఒక్క రోజు వడబెద్దకు 21 మంది మరణించారు. ఇందులో అత్యధికంగా విజయవాడలోనే ఉన్నారు. ఇక్కడ పది మంది మరణించారు. మృతుల్లో ఎనిమిది మంది యాచకులే. రోడ్డు పక్కన, పార్కుల వద్ద అపస్మారక స్థితిలో పడి ఉన్న వీరిని ఆసుపత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయారు. ఇక ఏలూరులో ముగ్గురు, కాకినాడలో ముగ్గురు,



పల్నాడులో ఇద్దరు, అనకాపల్లి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. తెలంగాణలో ఎండల తీవ్రత మరింత భీకరంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వడ దెబ్బతో 34మంది మరణించినట్టు తెలుస్తోంది. దాదాపు ఇరవైకిపైగా జిల్లాల్లో 46 డిగ్రీలపైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. కుమురం భీం ఆసీఫాబాద్ జిల్లాలోని సిర్పూర్(టి)లో అత్యధికంగా 46.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. ప్రస్తుతం మనం చూస్తున్న ఈ ఎండలు కేవలం వేసవి ప్రభావం మాత్రమే కాదు. హిందూ మహాసముద్రంలో వేడి పెరగడం వల్ల ఏర్పడే ఎల్‌నినో ప్రభావంతో వడగాలుల సంఖ్య, వాటి వ్యవధి పెరుగుతోంది. నగరాల్లో కాంక్రీట్ కట్టడాలు, వాహనాల వినియోగం వల్ల వేడి గాలి బయటకు వెళ్లకుండా మిగతా 2 లో..

## వందల కోట్ల సామ్రాజ్యం

- డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్ట్
- కోట్లల్లో డిప్యూటి కలెక్టర్ ఆస్తులు
- ఎసిబి సోదాల్లో భారీగా ఆస్తుల గుర్తింపు
- ప్రభుత్వ భూములే లక్ష్యంగా అక్రమాలు



హైదరాబాద్,మే22(సాక్ష్యం): మేడ్చల్ మల్కాజిగిరి డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఉదయం నుంచి ఆయన కార్యాలయం సహా మరో 11 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. బంధువులు, స్నేహితులు, బినామీల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. వంశీమోహన్‌కు సంబంధించిన భారీ ఆస్తులను గుర్తించారు. తనిఖీల్లో రూ.4.46 కోట్ల విలువైన 19 ఓపెన్ ప్లాట్లు, రూ.1.12 కోట్ల విలువగల 3 ఇళ్లను వనస్థలిపురం, మణికొండ, మజీద్‌కొండ మిగతా 3 లో..




# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం
- దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు
- పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు
- విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు
- రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు వడ్డీ లేని రుణాలు
- బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి
- వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి
- సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు
- బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన



హైదరాబాద్,మే22(సాక్ష్యం): సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ÷నాన్స్ - ఎ÷-లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, మిగతా 2 లో..

## తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

- విద్యా కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా
- విద్యారంగంలో అనేక మార్పులు సూచిస్తూ నివేదిక
- అంతలోనే రాజీనామా చేయడంపై సర్వత్రా చర్చ



హైదరాబాద్,మే22(సాక్ష్యం): తెలంగాణ విద్యా రంగంలో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను ఈ కీలక బాధ్యతల్లో నియమించింది. అయితే, తన పదవికి నాలుగు నెలల ముందుగానే రాజీనామా లేఖను ప్రభుత్వానికి సమర్పించడం రాష్ట్ర రాజకీయ, విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ విద్యా రంగంపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి మిగతా 3 లో..

సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
శనివారం 23 మే 2026



# సంపాదకీయం

## వ్యవసాయం ఈజీ.. ధాన్యం అమ్మడం కష్టం

తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు,తరలింపు ప్రహసనంగా మారింది. కల్లాల్లో రైతుల దీనస్థితి టీవీల్లో కనిపిస్తున్నా, పత్రికల్లో వార్తలుగా వస్తున్నా..ప్రభుత్వాల్లో చలనం కానరావడం లేదు. పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్న పాలకులకు సామన్య రైతుల వేదన కనిపించడం లేదు. ఎవరు పాలనలో ఉన్నా ఇదే దుస్థితి ఉంది. తమ హయాంలో గొప్పగా చేశామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ హాయంలోనూ ఇవే దృశ్యాలు కనిపించాయి. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం ప్రభుత్వాల బాధ్యత. లేదా ఏ పంటను కొంటారో చెప్పి అవే పంటలను పండించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కెసిఆర్ హయాంలో వరేస్తే ఉరే అంటూ చెప్పిన మాటలను అప్పుడే మర్చిపోతే ఎలా. దీనికి కెటిఆర్ సమాధానం చెప్పాలి. కానీ ప్రభుత్వంపై నిందలు మోపడం తప్ప గ్రామాలకు వెళ్లి, ప్రభుత్వాన్ని ఒప్పించి కొనుగోళ్లు చేయించే పాత్రను ప్రతిపక్షం తీసుకోవడం లేదు. ఇకపోతే ఇప్పుడేమో మంత్రులు చెప్పేదొకటి గ్రామాల్లో కనిపిస్తున్నదొకటి. వర్షాకాలం దగ్గర పడడంతో పాటు, అకాల వర్షాలతోనూ రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల కల్లాల్లో ధన్యం తడిసి కొట్టుకుపోయింది. రోజులతరబడి కొనుగోలు కేంద్రాల్లో రాత్రనక పగలనకా గోస పడుతున్నా.. అధికారులు కనికరిస్తలేరని అన్నదాతలు ఆవేదన చెందుతున్న తీరును ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ దేశంలో రైతులంటే అందిరికీ చులకనగా మారింది. ధాన్యం సేకరణపై ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. అయినా పరిస్థితిలో మార్పు రాలేదు. ధాన్యం కాంటా వేయడం లేదు. వేసిన ధాన్యం లారీలకు ఎక్కడం లేదు. లారీలకు ఎక్కేవరకు రైతులే కాపలాగా ఉండాల్సి వస్తోంది. ఆరుగాలం కష్టించి పండించిన పంటను అష్టకష్టాలు పడి కొనుగోలు కేంద్రాలకు తెస్తే రోజుల తరబడి వేచి చూసేలా చేయడం పాలకుల వైఫల్యం తప్ప మరోటి కాదు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పక్కా ప్రణాళిక లేకపోవడమే ఈ దుస్తితికి కారణం. ఇకపోతే తెచ్చిన ధాన్యం అకాల వర్షాలకు ఎక్కడ తడుస్తుందోనని ఆందోళన చెందుతున్నరు. మరోవైపు తాలు, తడిసిందన్న కారణాలతో రకరకాల కొర్రీలు పెడుతూ నిలుపు దోపిడీ చేస్తున్న తీరు ఏ గ్రామం వెళ్ళినా కనిపిస్తుంది. కొనుగోలు కేంద్రంలో యంత్రాల కోసం గొడవలు, సీరియల్ నంబర్, వంతుల పేరిట నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక పండిన ధాన్యం రోడ్డుపైన ఆరబెట్టేందుకు ఉదయం రోడ్డుపై నేర్పుకోవాలి, సాయంత్రం టార్పాలిన్ కప్పి కాపలాకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలకు తడుస్తున్న వడ్లు మొలకెత్తుతుంది. కొనేటప్పుడు ఏం పరిస్థితి ఉంటుందోననే భయం పట్టుకున్నది. తడిసిన వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్య ఉంది. ఇలాంటి కష్టాల వల్ల సన్నకారు రైతుల నడ్డి విరుగుతోంది. ఎప్పుడు కొనుగోలు చేస్తారోనన్న ఎదురుచూపులకే రోజులు గడిచిపోతున్నాయి. ఎప్పుడు వానొస్తదో తెలియక భయంతో బతుకుతున్నారు. ముఖ్యంగా లారీలు రావడం లేదని ధాన్యం తరలించడం లేదు. చాలాచోట్ల కడుపు మండిన రైతులు రోడ్డెక్కుతున్నరు. తెచ్చిన ధాన్యం కాంటా వేసి, లారీల్లో తరలించే ఏర్పాట్లు చేస్తే ఈ దుస్థితి రాదు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒకటి,రెండు రోజుల్లో అన్‌లోడ్ చేయించేలా చర్యలు తీసుకోవాలి. లారీలు, హమాలీల కొరత కారణంగా రవాణాలో జాప్యం జరుగుతున్నది. ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. ధాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులను పాలకపక్ష నేతలు పరామర్శించడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. వర్షం పడితే ధాన్యం తడిసిపోతుంది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయకపోవడంతో ఎండలో ఆరబోస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తూకం వేసిన గన్నీ బస్తాలు ఉండటం లేదు. లారీలు సకాలంలో రావడం లేదు. దీంతో ధాన్యం మిల్లులకు తరలించే వరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. లారీల సమస్య తీవ్రంగా ఉన్నదని, అదనంగా డబ్బులు ఇవ్వాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చెప్తున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో అడుగడుగునా రవాణా కష్టాలు నిత్యం ఎదురవుతున్నాయి. హమాలీలు అందుబాటులో లేకపోవడంతో పాటుగా లారీల కొరత వేధిస్తుండటంతో కల్లాల్లో ధాన్యం నిలిచి పోతుంది. రోజుల తరబడి వేచి చూస్తే కానీ ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయింది. దొడ్డు ధాన్యాన్ని దించుకునేందుకు రైస్ మిల్లర్లు తీవ్రంగా సతాయిస్తున్నారు. నాలుగైదు కిలోలు తరుగు పేరిట దోచేస్తున్నారు. లేదంటే లారీల్లోని ధాన్యం సంచులు దించుకునేందుకు ససేమిరా అంటున్నారు. లారీల యజమానులు సైతం సంచికి రూ.4వరకు వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లర్లకు తోడుగా పీఏసీఎస్ సెంటర్లలో సహకార సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రైతులను నిలువునా ముంచేస్తున్నారు. ధాన్యం తరలించడంలో జాప్యం జరుగుతుండటం తో రైతులు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేయాల్సి వస్తోంది. ఎక్కడ చూసినా గన్నీ సంచులు లేవని, లారీలు వస్తలేవని మక్కలు కాంటా వేస్తలేరని రైతులు వాపోతున్నారు. కాంటా పెట్టాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. గన్నీ సంచులు లేవు మీరే కొనుక్కోవాలని అంటున్నారు. రైతులకు ఇది జీవన్మరణ సమస్యగా మారింది. ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టి సారించాలి. కలెక్టర్లు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదని పరిస్థితులు చెబుతున్నాయి. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారన్నది పాలకుల చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంది.

# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..**

ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్–డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరియు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం–అభివృద్ధి రెండింటిని జోడెడ్లుగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు. నేడు ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధనరంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలోస్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మరియు ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సామాజిక భద్రత, బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏ రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువ దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు.
ప్రజాప్రభుత్వం 2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పెద్ద కల. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2? గా ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతంతో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం ?2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం ?4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడంకూడా ప్,ధాన లక్ష్యాలుగా నిర్దేశిరచుకుని ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవల రంగాని అధిక అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. హిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీ యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నగరం మహిళలకు వ్యాపార రంగంలో, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల్లో ఎదగడానికి ఎన్నో అవకాశాలను ఇస్తోందని చెప్పారు. నగరంలోని మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో త్వరలోనే అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకువస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి వివిధ రంగాలను డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.
తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో క్రెడిట్–డిపాజిట్ నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణ సంస్కృతి తిరిగి పునరుద్ధరించబడింది. ప్రభుత్వ నిర్ణయాల వల్ల బ్యాంకులలో వ్యవసాయ నిరర్థక ఆస్తులు 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణలో ఉద్యానవన రంగంతో పాటు ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఈ రంగాలకు బ్యాంకులు పెద్దపీట వేయాలి. పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోల నిర్మాణానికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇవ్వాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తగిన ఆర్థిక మద్దతు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించేందుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు గానూ ప్రభుత్వం రూ.147.91 కోట్ల బ్జడెట్‌ను కేటాయించింది. కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంట రుణాలు అందేలా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి. వీటితో పాటూ పర్యావరణ హితమైన సోలార్ వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ పద్ధతులకు రుణ సదుపాయాన్ని గణనీయంగా పెంచాలని మంత్రి తెలిపారు.

# అగ్ని గోళంలా భానుడు



**మొదటిపేజీ తరువాయి..**

అక్కడే నిలిచిపోతోంది. ఫలితంగా నగరాల్లో ఉష్ణోగ్రతలు గ్రామీణ ప్రాంతాల కంటే రెండు నుంచి పది డిగ్రీలు ఎక్కువగా ఉంటున్నాయి. రాజస్థాన్, పంజాబ్ ఎడారి ప్రాంతాల నుంచి వీస్తున్న పొడి వేడి గాలుల మధ్య భారతంతోపాటు తెలుగు రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. సాధారణంగా రాత్రి పూట చల్లబడాల్సిన వాతావరణం, ప్రస్తుతం 24–30 డిగ్రీల కంటే ఎక్కువగా నమోదు అవుతోంది. ఇది మానవుల గుండపై తీవ్ర ఒత్తిడి పెంచుతుంది. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం రాబోయే నాలుగు రోజులు అత్యంత కీలకం. అందుకే తెలంగాణలోని 18 జిల్లాలు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. శని, ఆదివారాల్లో కూడా ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల వరకు నమోదు అయ్యే ఛాన్స్ ఉంది. మధ్యాహ్నం 11 నుంచి సాయంత్ర నాలుగు గంటల వరకు ప్రజలు బయటకు రావద్దని సూచించారు. ఎండల వల్ల కేవలం ప్రాణ నష్టమే కాదు ఆస్తి నష్టం కూడా జరుగుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎండ తీవ్రతకు రోడ్డుపై వెళ్తున్న స్కూటీ మంటల్లో చిక్కుకుంది. జనగామా జిల్లాలో ఎండల వల్ల పంట పొలాల్లో మంటలు చెలరేగాయి. ధాన్యం కుప్పలు బూడిద అయ్యాయి. ఎండల వల్ల ఏసీలు, కూలర్ల వాడకం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో గ్రిడ్ డిమాండ్ రికార్డు స్థాయిలో 15, 016 మెగావాట్లకు చేరింది. ప్రకృతి వైపరిత్యాలు మన చేతల్లో లేకపోయినా, అప్రమత్తతతో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చు. ముఖ్యంగా బాలింతలు, గర్భిణులు, వృద్ధులు ఈ ఎండల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి.

## అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతం



1,200 కిలోమీటర్ల లక్షాలను సునాయాసంగా ఛేదించగలదు. అణ్వాయుధాలను మోసుకెళ్లే శక్తివంతమైన క్షిపణిగా దీనిని డీఆర్‌డీఓ అభివృద్ధి చేసింది. కాగా, ఈనెల మే 8న అడ్వాన్స్ అగ్ని మిజైల్‌ను ఒడిస్సాలోని అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి ఇండియా విజయవంతంగా పరీక్ష చేసింది. మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టా÷–గ్గ÷టెడ్ రీ–ఎంట్రీ వెహికల్ సిస్టమ్ (ఎంఐఆర్‌వీ)తో ఈ క్షిపణి పరీక్ష నిర్వహించారు. వేర్వేరు ప్రదేశాల్లో ఉన్న బహుళ లక్ష్యాలను ఈ క్షిపణి విజయవంతంగా ఛేదించింది. ఇండియాకు పెరుగుతున్న ముప్పు అవకాశాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సన్నద్ధతను ఎంఐఆర్‌వీ చాటిచెప్పిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీఓను ప్రశంసించారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణం

## ఆయిల్ మార్కెట్‌లో ప్రమాదకరమైన 'రెడ్ జోన్'

న్యూఢిల్లీ,మే22(సాక్ష్యం): పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ ఆయిల్ మార్కెట్ త్వరలో తీవ్ర ప్రమాదకరమైన 'రెడ్ జోన్'లోకి ప్రవేశిస్తుందని ఇంటర్‌నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ ఫాతిహ్ బిరోల్ హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, వేసవి కాలంలో పెరగనున్న డిమాండ్ కారణంగా క్రూడ్ ఆయిల్ సప్లై స్తంభించి.. ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఆయిల్ సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్, గ్యాస్ కొరత ఏర్పడ్డ సంగతి తెలిసిందే. రోజు రోజుకు సమస్య తీవ్రతరం అవుతోంది. యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఆయిల్, గ్యాస్ ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. అంతేకాదు.. ప్రపంచ వ్యాప్తంగా 20 శాతం నౌకలు ఆయిల్, గ్యాస్ రవాణా చేసే హోర్ముజ్ జలసంధి కూడా మూతపడింది. అమెరికా–ఇరాన్ యుద్ధం, హోర్ముజ్ జలసంధి మూత పడటం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో ప్రతీరోజూ 13 నుంచి 14 మిలియన్ బ్యారెళ్ల క్రూడ్ ఆయిల్ సప్లై నిలిచిపోయిందని ఇంటర్ నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ ఫాతిహ్ బిరోల్ తెలిపారు. హోర్ముజ్‌ను మళ్లీ తెరవకపోవటం.. నౌకలు ప్రయాణించడానికి ప్రత్యామ్నాయ దారులు లేకపోవటంతో సప్లై మరింత దారుణంగా పడిపోయిందని బిరోల్ అన్నారు. సప్లై నిలిచిపోవటం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆయిల్ నిల్వలు వేగంగా కరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి నెలలో ఐఈఏ, 32 సభ్య దేశాలు కలిసి మార్కెట్లోకి విడుదల చేసిన రికార్డు స్థాయి 400 మిలియన్ బ్యారెళ్ల అత్యవసర చమురు నిల్వలు కూడా పూర్తిగా హరించుకుపోయాయని ఆయన పేర్కొన్నారు.

## గ్రీన్‌కార్డ్ నిబంధనలు కఠినతరం

**మొదటిపేజీ తరువాయి..**

అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీస్ (యూఎస్‌సీఐఎస్) విడుదల చేసిన ప్రకటన ప్రకారం, గ్రీన్‌కార్డ్ కోరుకునే వ్యక్తులు సాధారణంగా తమ స్వదేశానికి వెళ్లి అక్కడి అమెరికా కాన్సులేట్ లేదా రాయబార కార్యాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అమెరికాలో ఉండగానే స్టేటస్ మార్చుకోవడం ఇకపై అత్యంత ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే ఇచ్చే ఉపశమనంగా పరిగణలోకి వస్తుందని స్పష్టం చేసింది. విద్యార్థులు, పర్యాటకులు, తాత్కాలిక ఉద్యోగ వీసాలపై అమెరికాకు వెళ్లినవారు తమ అనుమతించిన గడువు ముగిసిన తర్వాత తిరిగి స్వదేశానికి రావాల్సిందేనని యూఎస్‌సీఐఎస్ పేర్కొంది. అమెరికాలోనే ఉండి గ్రీన్‌కార్డ్‌కు మార్పిడి చేసుకునే విధానాన్ని చట్టంలోని అసలు ఉద్దేశానికి విరుద్ధంగా ఉ ప యో గి ం చు క ుం టు న్నా ర ని అభిప్రాయపడింది.యూఎస్‌సీఐఎస్ ప్రతినిధి జాక్ కాహ్లర్ మాట్లాడుతూ, 'ఇమ్మిగ్రేషన్ చట్టం అసలు ఉద్దేశాన్ని తిరిగి అమలు చేస్తున్నాం. తాత్కాలికంగా అమెరికాకు వచ్చినవారు తమ గడువు పూర్తయ్యాక వెళ్లిపోవాలి. ఇకపై గ్రీన్‌కార్డ్ కావాలంటే స్వదేశానికి వెళ్లి దరఖాస్తు చేయాల్సిందే. అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే మినహాయింపు ఉంటుంది' అని తెలిపారు. అమెరికాలో ఉండి దరఖాస్తు చేసే విధానం వల్ల కొందరు వీసా తిరస్కరణ వచ్చినా దేశంలో అక్రమంగా ఉండిపోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. స్వదేశం నుంచి దరఖాస్తు చేయించడం వల్ల అలాంటి పరిస్థితులు తగ్గుతాయని చెప్పారు.

## వివాదంగా త్రిభాషా విధానం

**మొదటిపేజీ తరువాయి..**

ఇప్పుడు న్యాయ వివాదానికి దారితీసింది. బోర్డు తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తరఫున దాఖలైన ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ప్రస్తావించారు. విద్యా సంవత్సరం మధ్యలో అకస్మాత్తుగా తొమ్మిదో తరగతి నుంచి మూడు భాషలను తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులపై తీవ్రమైన మానసిక, విద్యాపరమైన భారం పడుతుందని రోహత్గి కోర్టుకు వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా విధానానికి ఇది పూర్తిగా భిన్నంగా ఉందని, దీనివల్ల అటు విద్యార్థుల్లో, ఇటు విద్యాసంస్థల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై త్వరితగతిన విచారణ జరపాలని ఆయన ధర్మాసనాన్ని అభ్యర్థించారు. జాతీయ విద్యా విధానం (ఔఇఖ) సిఫార్సుల మేరకు సీబీఎస్ఈ విద్యా చట్రంలో మార్పులు చేస్తూ,9, 10 తరగతుల్లో విద్యార్థులు కచ్చితంగా మూడు భాషలను అందులో రెండు భారతీయ భాషలను చదవాలనే నిబంధనను తీసుకు వచ్చింది. అయితే, తగిన ముందస్తు ప్రణాళిక లేకుండా, కోర్సుల మధ్యలో ఈ నిబంధనను రుద్దడం సమంజసం కాదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ వాదనలను పరిశీలించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం, ఈ పిటిషన్‌పై వచ్చే వారం సమగ్ర విచారణ జరిపేందుకు అంగీకారం తెలిపింది. ఈ విచారణపై దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ పాఠశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉత్కంఠ నెలకొంది.

## ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ధి పొందాలని ఎ÷–÷–లాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

## లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి

## క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,మే22(సాక్ష్యం): రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బ్జడెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన 'రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ' ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి కమిటీ సభ్యులైన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి లోతుగా సమీక్షించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించనున్న బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని స్పష్టం చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు లీకేజీలను పూర్తిగా అరికట్టాలని, అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ముందస్తుగా నిర్దేశిరచుకున్న టైమ్ లైన్ ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయాన్ని పెంపొందించేందుకు శ్రమించాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. అనివార్య కారణాలవల్ల ఈ సమావేశానికి రానటువంటి వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని



ఆదేశించారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను అధికారులను ఆదేశించారు . రాష్ట్ర క్యాబినెట్ గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. మే 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలు అమలులోకి రానున్నాయని అధికారులు ఈ సమావేశం లో మంత్రుల బృందానికి వివరించారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే పరిశ్రమల శాఖకు సంబంధించిన 'హిల్ట్ పాలసీ గైడ్‌లైన్స్' సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించిన ఉత్తర్వులు తక్షణమే వెలువడనున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ , పరిశ్రమలు, రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రెవెన్యూ, రవాణా తదితర కీలక శాఖలలో ప్రస్తుత వనరుల పురోగతి, రాబోయే రోజుల్లో సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై మంత్రుల బృందం అధికారులకు దిశా నిర్దేశర చేసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మైన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, రెవిన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్, టీజీఐఐసీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగోలో ఎబోలా వైరస్ వేగంగా విస్తరిస్తోంది

**మొదటిపేజీ తరువాయి..**

ప్రాంతీయంగా ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశం అధికంగానే ఉందని, ప్రపంచ స్థాయిలో మాత్రం తక్కువగానే ఉందని అన్నారు.ప్రస్తుతం కాంగోలో దాదాపు 750 ఎబోలా అనుమానిత కేసులు ఉన్నాయని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ అధనోమ్ తెలిపారు. ఈ వైరస్ కారణంగా 177 మంది ప్రాణాలు విడిచారని పేర్కొన్నారు. కాంగోలో ఎబోలా వ్యాప్తి తీవ్ర ఆందోళనకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ధ్రువీకరించిన గణాంకాల కంటే ఈ మహమ్మారి తీవ్రత చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు. కాంగో పొరుగు దేశమైన ఉగాండాలో పరిస్థితి స్థిరంగా ఉందన్నారు. అక్కడ ఈ వ్యాధితో ఒకరు మరణించారని వెల్లడించారు. మరో రెండు కేసులు నిర్ధరణ అయ్యాయని స్పష్టం చేశారు.కాంగోలో పనిచేస్తున్న ఒక అమెరికన్ జాతీయుడికి ఎబోలా పాజిటివ్ అని తేలడంతో, అతడిని చికిత్స కోసం జర్మనీకి తరలించారని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ అధనోమ్ చెప్పారు. అలాగే అధిక ప్రమాదం ఉన్న కాంటాక్ట్‌గా గుర్తించిన మరో అమెరికన్‌ను చెక్ రిపబ్లిక్‌కు తరలించినట్లు సమాచారం అందిందని వివరించారు. నిరంతర పర్యవేక్షణ, టెస్టులు పెంచడంతో వైరస్ గణాంకాలు మారుతూనే ఉన్నాయని అన్నారు. కానీ హింస, అభద్రత సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎబోలా వైరస్ వ్యాప్తికి కేంద్ర బిందువైన ఇటూరి ప్రావిన్స్‌కు, అక్కడి బాధితులకు అందే సహాయక చర్యలను సమన్వయం చేయడానికి అదనంగా మరికొంత మంది డబ్ల్యూహెచ్ఓ సిబ్బందిని పంపినట్లు తెలిపారు.ఆఫ్రికా దేశాలైన కాంగో, ఉగాండాలో ఎబోలా వైరస్ ఉద్ధృతి కొనసాగుతోంది. దీంతో డబ్ల్యూహెచ్ఓ ఆరోగ్య అత్యవసర స్థితిని ప్రకటించిన నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అప్రమత్తమైంది. నిఘా, ఆస్పత్రుల సన్నద్ధత, అంతర్జాతీయ ప్రయాణికుల స్క్రీనింగ్‌ను ముమ్మరం చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలు, యూటీలకు కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పుణ్య సలీల శ్రీవాస్తవ లేఖ రాశారు.

# పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా?

**మొదటిపేజీ తరువాయి..**

ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా



దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. వెనుకబడి ఉండవచ్చుని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీలేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్ని' కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమీలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఇక, ఈ కేసులో సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వానికి, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

## కెటిఆర్‌తో ఉమ్మడి జిల్లా నేతల భేటీ

నిజామాబాద్,మే22(సాక్ష్యం) : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు పక్రియతో పాటు, పలు అంశాలపై నేతలతో కేటీఆర్ చర్చించారు.

**CHANGE OF NAME**

**I, GAUTAM MANOHAR RAJPUT**, H/o. **SAI GEETHA RAJPUT**, R/o. H.No. C-405, Patels Bright View, Hislop Road, Yapral, Kowkoor, Hyderabad- 500010 hereby declare that the name of my wife has been changed/ corrected from **GEETHA RAJPUT (Old Name)** to **SAI GEETHA RAJPUT (New Name)** for all future purposes.

**CHANGE OF NAME**

**I, SAI GEETHA RAJPUT**, W/o. **GAUTAM MANOHAR RAJPUT**, R/o. H.No. C-405, Patels Bright View, Hislop Road, Yapral, Kowkoor, Hyderabad- 500010 hereby declare that my name has been changed/corrected to from **GEETHA RAJPUT, SAI GEETA RAJPUT (Old Name)** to **SAI GEETHA RAJPUT (New Name)** for all future purposes.

# వందల కోట్ల సామ్రాజ్యం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రాంతాల్లో.. ఇబ్రహీంపట్నం పరిధిలోని నారపల్లి వద్ద 2 ఎకరాల్లో ఫాంహౌస్ ఉన్నట్లు గుర్తించారు. శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన వంశీమోహన్.. భారీగా ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాలు ఆక్రమించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. భూములను తన మామ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి.. ఆ తర్వాత రియల్టర్‌కు ధారాదత్తం చేసినట్టు అధికారులు గుర్తించారు. ఓ రియల్టర్ నుంచి 10 ఎ÷-లాట్లు గిఫ్ట్ డీడ్ చేయించుకున్నట్టు ఏసీబీ గుర్తించింది.

వంశీ మోహన్ గతంలో శేరిలింగంపల్లితో పాటు పలు కీలక ప్రాంతాల్లో ఆర్డీవో గా పనిచేశారు. ఆ సమయంలో ఆయన తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడమే కాకుండా, భారీగా ఆస్తులు వెనకేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని పిగ్లీపురంలో సుమారు 8 ఎకరాల ఖరీదైన ప్రభుత్వ భూమిని కాజేసి, దాన్ని తన మామ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఏసీబీ ప్రాథమికంగా గుర్తించింది. ఆ భూమిని తిరిగి ఒక రియల్టర్‌కు దారాదత్తం చేసి, అందులో భారీ లాభాలను ఆర్జించినట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. భూముల మ్యుటేషన్లు, లేఅవుట్ల అనుమతుల విషయంలో రియల్టర్ల నుంచి వంశీ మోహన్ నగదు రూపంలోనే కాకుండా ప్లాట్ల రూపంలోనూ ముడుపులు అందుకున్నట్లు తెలుస్తోంది. ఒక ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నుంచి సుమారు 10 ప్లాట్లను గిఫ్ట్ డీడ్ రూపంలో తన బంధువుల పేర్లపై తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం వీటి విలువ కోట్లాది రూపాయల్లో ఉంటుందని అంచనా. శేరిలింగంపల్లి వంటి హై-డిమాండ్ ఏరియాలో పని చేసిన కాలంలోనే ఈ అక్రమాలు ఎక్కువగా జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సోదాల్లో ఇప్పటివరకు గుర్తించిన డాక్యుమెంట్ల ప్రకారం.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఫ్లాట్లు, విల్లాలు, భారీగా వ్యవసాయ భూములు ఉన్నట్లు తేలింది. వీటి విలువ బహిరంగ మార్కెట్లో వందల కోట్లలో ఉంటుందని సమాచారం. వంశీ మోహన్ బంధువులు,



బినామీల పేర్లపై ఉన్న ఆస్తులపై కూడా ఏసీబీ నజర్ పెట్టింది. బ్యాంక్ లాకర్లు తెరిస్తే మరిన్ని నగదు, బంగారు ఆభరణాలు బయటపడే అవకాశం ఉంది. డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి ఇంతటి భారీ స్థాయిలో భూదందాలకు పాల్పడటం రెవెన్యూ వర్గాల్లో కలకలం రేపుతోంది. ప్రభుత్వ భూముల పరిరక్షణలో కీలకంగా వ్యవహరించాల్సిన అధికారే భక్షకుడిగా మారడంపై ఏసీబీ తీవ్రంగా పరిగణిస్తోంది. సోదాలు ఇంకా కొనసాగుతుండటంతో, పూర్తి స్థాయి ఆస్తుల విలువను అధికారులు త్వరలో వెల్లడించే అవకాశం ఉంది. ఈ భూదందాల్లో వంశీ మోహన్‌కు సహకరించిన ఇతర అధికారులు, రాజకీయ నాయకుల వివరాలను కూడా ఏసీబీ సేకరిస్తోంది. పక్కా సమాచారంతోనే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఏసీబీ వర్గాలు తెలిపాయి.

# హైదరాబాద్‌లో టెస్లా ఈవి కార్ల షోరూం

## మంత్రి శ్రీధర్ బాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్,మే22(సాక్ష్యం): ఇవి వాహనాల దిగ్గజ సంస్థ టెస్లా త్వరలో హైదరాబాద్‌లో విక్రయ, సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. శుక్రవారం నాడు ఆ సంస్థ ఇండియా ప్రతినిధులను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో బేటీ అయిన సందర్భంగా తాము ఇక్కడ అమ్మకాలు ప్రారంభించేందుకు ఆసక్తితో ఉన్నటు వెల్లడించారు. విద్యుత్తు వాహనాలు, ఇంటెలిజెంట్ మొబిలిటీ వ్యవస్థలకు అవసరమైన అత్యాధునిక సాంకేతికతలతో కూడిన ఎకోసిస్టంను తెలంగాణాలో అభివృద్ధి చేసినట్టు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. సెమీ కండక్టర్ డిజైన్, ఆటోమొబైల్ సాఫ్ట్ వేర్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డీప్ టెక్నాలజీ రంగాలకు ప్రధాన కేంద్రంగా రాష్ట్రం ఎదిగిందని చెప్పారు. హైదరాబాద్ లో టెస్లా విద్యుత్తు వాహనాల సేల్స్, సర్వీసు సెంటర్లను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన టెస్లా ఇండియా జనరల్ మేనేజర్ శరద్ అగర్వాల్, లీడ్ పబ్లిక్ పాలసీ, బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ రజత్ లను శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. టెస్లా ఇప్పటి వరకు దేశంలో నాలుగు సేల్స్ షోరూంలను ఏర్పాటు చేయగా తదుపరి కేంద్రంగా హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. టెస్లా కేవలం ఇవి కార్ల కంపెనీ మాత్రమే కాదని, ఎలక్ట్రిక్ వాహనాల సాఫ్ట్‌వేర్, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ), రోబోటిక్స్, బ్యాటరీ టెక్నాలజీలు, అధునాతన తయారీ రంగాల్లో నూతన ఆవిష్కరణలను పరిచయం చేసిన సంస్థగా ఎదిగిందని మంత్రి పేర్కొన్నారు. టెస్లా దీర్ఘకాలిక సాంకేతిక లక్ష్యాలకు తెలంగాణలో ఉన్న ఎకోసిస్టం బాగా సరిపోతుందని ఆయన తెలిపారు.

# తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

**మొదటిపేజీ తరువాయి..**

సమర్పించిన అనంతరం ఆకునూరి మురళి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యా సంస్కరణల నివేదిక పూర్తి కావడంతో తన బాధ్యత ముగిసిందని పేర్కొంటూ, తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించారు. విద్యా సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన తొలి విద్యా కమిషన్ చైర్మనే ఇలా అర్ధాంతరంగా తప్పుకోవడంతో, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానాలు, నూతన విద్యా చట్టాల రూపకల్పన ఏ మలుపు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది.ఇంకా నాలుగు నెలల పదవీ కాలం మిగిలి ఉండగానే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ.. తన రాజీనామా విషయమై సీఎం కార్యదర్శికి కూడా ముందస్తు సమాచారం పంపారు. ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన కొన్ని సిఫార్సులు తీవ్ర వివాదానికి దారితీశాయి. ముఖ్యంగా రాష్ట్రంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు మార్కెట్ ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి 'హేతుబద్ధీకరించాలని' కమిషన్ చేసిన వ్యాఖ్యలపై ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమన్నాయి. దీనికి తోడు ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేసి, ఇంటర్ విద్యను కూడా పాఠశాల విద్యలోనే విలీనం చేయాలనే ఆలోచనలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ సిఫార్సులపై ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలతో పాటు ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. ఏసీ రూమ్‌లలో కూర్చుని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియకుండా ఇలాంటి నివేదికలు ఇచ్చారంటూ ప్రతిపక్ష నేతలు కమిషన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయికి ధీటుగా మార్చాలనే పట్టుదలతో ఉండే ఆకునూరి మురళి.. గతంలో ఏపీ విద్యాశాఖలోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. అయితే తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సుల చుట్టూ ముసిరిన రాజకీయ జగడం, ఉపాధ్యాయ లోకం నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకత, అంతర్గత ఒత్తిళ్ల వల్లే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

**ఫారం నం. CAA.2**

[కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 230(3) ప్రకారం, కంపెనీల (సయోధ్యలు, ఏర్పాట్లు మరియు విలీనాలు) నియమాలు, 2013లోని రూల్ 6 మరియు 7తో కలిపి చదవగా]

**నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ సమక్షంలో, హైదరాబాద్ బెంచ్ (హైదరాబాద్)**
**కంపెనీ దరఖాస్తు సంఖ్య: CA (CAA) NO. 13/230/HDB/ 2026**
**కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్లు 230 మరియు 232, మరియు కంపెనీల చట్టం, 2013 లోని ఇతర వర్తించే నిబంధనలతో పాటు కంపెనీల (సయోధ్యలు, ఏర్పాట్లు మరియు విలీనాలు) నిబంధనలు, 2016 ప్రకారం;**
**మరియు**
**వీరి విలీన పథకం విషయమై:**

**బసాయ్ స్టీల్స్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్**
CIN: U27109TG2002PTC038411
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నం. 42, సర్వే నం. 258/1, షాపుర్ నగర్, మెయిన్ రోడ్, రైతు బజార్ ఎదురుగా, ఐడిఎ జీడిమెట్ల, హైదరాబాద్, తెలంగాణ-500055
**... దరఖాస్తుదారు సంస్థ/బదిలీదారు సంస్థ-1**

**ఏ-వన్ గోల్డ్ పైప్స్ అండ్ ట్యూబ్స్ ప్రైవేట్ లిమిటెడ్**
CIN: U27200KA2020PTC139870
రిజిస్టర్డ్ ఆఫీస్: ఏ వన్ ఇంటి నం. 326, ముందు పోర్షన్, మొదటి అంతస్తు, CQAL లేఅవుట్, వార్డు నం. 8, సహకార్ నగర్, బెంగళూరు, కర్ణాటక-560092
**... బదిలీదారు సంస్థ-2**

**ఏ-వన్ స్టీల్స్ ఇండియా లిమిటెడ్**
**(గతంలో ఏ-వన్ స్టీల్ అండ్ అలాయ్స్ ప్రైవేట్ లిమిటెడ్)**
CIN: U28999KA2012PLC063439
రిజిస్టర్డ్ ఆఫీస్: ఏ వన్ ఇంటి నం. 326, CQAL లేఅవుట్, వార్డు నం. 08, సహకార్ నగర్, బెంగళూరు-560092, కర్ణాటక
**... బదిలీగ్రహీత సంస్థ**

**దరఖాస్తుదారు కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులు మరియు అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్స్ సమావేశాల నోటీసు మరియు ప్రకటన**

గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) హైదరాబాద్ బెంచ్ వారు 11 మే, 2026 నాటి తమ ఉత్తర్వు ('ఉత్తర్వు') ద్వారా, బేసాయి స్టీల్స్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ ('బదిలీ చేసే కంపెనీ-1') మరియు బదిలీ చేసే కంపెనీ-2 లను బదిలీ పొందే కంపెనీతో విలీనం చేసే పథకాన్ని పరిశీలించి, సరైనదిగా భావిస్తే సవరణలతో లేదా సవరణలు లేకుండా ఆమోదించే ఉద్దేశ్యంతో, బదిలీ చేసే కంపెనీ-1 యొక్క ఈక్విటీ వాటాదారులు మరియు హామీ లేని రుణదాతల ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని ఆదేశించారని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఉత్తర్వుల ప్రకారం మరియు అందులో నిర్దేశించిన విధంగా, బదిలీ చేసే కంపెనీ-1 యొక్క ఈక్విటీ వాటాదారులు మరియు హామీ లేని రుణదాతల ప్రత్యేక సమావేశాలు క్రింది పట్టిక/వివరాల ప్రకారం నిర్వహించబడతాయని ఇందుమూలముగా తదుపరి నోటీసు ఇవ్వడమైనది:

| సమావేశ వర్గం | సమావేశం జరిగే రోజు, తేదీ | సమయం (ఐఎస్‌టి) | సమావేశ విధానం |
|---|---|---|---|
| ఈక్విటీ షేర్‌హోల్డర్స్ | శనివారం, 27 జూన్, 2026 | 11.00 A.M. | వీడియో కాన్ఫరెన్స్ (VC) / ఇతర దృశ్య-శ్రవణ మాధ్యమాల (OAVM) ద్వారా, ఈ-ఓటింగ్ సౌకర్యంతో. |
| అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్స్ | | 11.30 A.M. | వీడియో కాన్ఫరెన్స్ (VC) / ఇతర దృశ్య-శ్రవణ మాధ్యమాల (OAVM) ద్వారా, ఈ-ఓటింగ్ సౌకర్యంతో. |

సదరు విలీన పథకం యొక్క ప్రతిని, సెక్షన్ 230 కింద సిద్ధం చేసిన నివేదికను మరియు ఇతర పత్రాలను దరఖాస్తుదారు కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం (=వస్త్రఅర్‌వతీవఎ ాటటఅషెవ) వద్ద ఉచితంగా పొందవచ్చు. సమావేశాలకు హాజరవడానికి మరియు ఓటు వేయడానికి అర్హత ఉన్న వ్యక్తులు స్వయంగా లేదా తమ అధీకృత ప్రతినిధి ద్వారా ఓటు వేయవచ్చు. ఈ సమావేశం వీడియో కాన్ఫరెన్స్ (VC) / ఇతర ఆడియో విజువల్ విధానాల (OAVM) ద్వారా నిర్వహించబడుతున్నందున, ప్రాక్సీని నియమించే నిబంధన మినహాయించబడింది.

గౌరవనీయ చీజూ వారు పైన పేర్కొన్న సమావేశాలకు చైర్‌పర్సన్‌గా అడ్వకేట్ శ్రీ ఎం.ఎన్. అగస్త్య గారిని, మరియు స్క్రూటినైజర్‌గా అడ్వకేట్ సుశ్రీ ఎన్. నియత గారిని నియమించారు. పైన పేర్కొన్న విలీనానికి సమావేశంలో ఆమోదం లభించినట్లయితే, అది ట్రిబ్యునల్ (NCLT) యొక్క తదుపరి తుది ఆమోదానికి లోబడి ఉంటుంది.

విలీన పథకాన్ని ఆమోదించే తీర్మానంపై ఓటు వేయడానికి దరఖాస్తుదారు కంపెనీ 'రిమోట్ ఇ-వోటింగ్' సదుపాయాన్ని కూడా కల్పిస్తోంది. దరఖాస్తుదారు కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులు మరియు అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు మే 22, 2026 న నోటీసులు పంపడం జరిగింది.

ఈక్విటీ వాటాదారులు మరియు హామీ లేని రుణదాతలు రిమోట్ ఇ-వోటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత కూడా సమావేశంలో పాల్గొనవచ్చు, కానీ సమావేశంలో వారు మళ్లీ ఓటు వేయడానికి అనుమతించబడరు.

ఇంకా, ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారం, దరఖాస్తుదారు కంపెనీ ఈక్విటీ వాటాదారులు మరియు అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్స్ సమావేశాన్ని VC/OAVM ద్వారా నిర్వహిస్తోంది. ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా:

| | |
|---|---|
| ఈ-ఓటింగ్ ప్రారంభం | బుధవారం, 24 జూన్ 2026 ఉ॥ 9.00 గం॥లకు |
| ఈ-ఓటింగ్ ముగింపు | శుక్రవారం, 26 జూన్, 2026 సా॥ 5.00 గం॥లు |
| ఈ-ఓటింగ్ కొరకు వెబ్‌లింక్ | https://www.evotingindia.com/ |
| ఈక్విటీ వాటాదారుల కోసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశానికి హాజరయ్యే వెబ్‌లింక్ | https://centraldepository.webex.com/centraldepository/j.php?MTID=m0dd7c471fc7d4195d32947dbb691dda2 |
| అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్స్ కోసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశానికి హాజరయ్యే వెబ్‌లింక్ | https://centraldepository.webex.com/centraldepository/j.php?MTID=m5ba24506d3df3b841a9f530cb90ffa7a |

ఈ-ఓటింగ్ లేదా ఏదైనా సాంకేతిక సహాయానికి సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే, మీరు **bspplbellary@gmail.com** ను సంప్రదించవచ్చు.

బోర్డ్ తరపున
బసాయ్ స్టీల్స్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు
సం/-
పర్దీప్ గార్గ్
డైరెక్టర్
**DIN: 11040311**

తేది: 22 మే, 2026
ప్రదేశం: బెంగళూరు

## 2.5 కోట్ల విత్తన బంతుల పంపిణీ

**అటవీశాఖకు టార్గెట్ విధించిన డిప్యూటీ సిఎం**

అమరావతి,మే22: అటవీ శాఖ ఆధ్వర్యంలో 2.5 కోట్ల విత్తన బంతులను పంపిణీ చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. వీటి తయారీ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని అన్నారు. అందుకు అన్ని వర్గాల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖపై పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ నెలలో నిర్వహించనున్న విత్తన బంతుల (సీడ్ బాల్స్) తయారీ కార్యక్రమంపై అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాకాల సీజన్‌ను పూర్తిగా వినియోగించుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. జులై, ఆగస్టు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా విత్తన బంతులను విస్తారంగా చల్లడానికి అటవీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఇందుకోసం మూడు రకాల ప్రత్యేక పద్ధతులను ఉపయోగించాలని సూచించారు. నేరుగా చల్లడం, అత్యాధునిక డ్రోన్ సాంకేతికతను వినియోగించడం, చేతులతో నాటడం చేయాలని ఆయన పేర్కొన్నారు. అడవుల్లో జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం, స్వచ్ఛమైన, పచ్చని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడం ఈ హరిత ఉద్యమ ప్రధాన లక్ష్యమని పవన్ చెప్పుకొచ్చారు. విత్తనం చల్లే ప్రతి విత్తన బంతి.. మన భవిష్యత్తుకు ఇచ్చే ఒక నమ్మకమైన హామీగా మారాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాబోయే తరాల కోసం ఆంధ్రప్రదేశ్‌ను మరింత పచ్చగా, ఆరోగ్యకరంగా, సుస్థిరంగా మార్చేందుకు మనమంతా చేతులు కలపాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## రెవెన్యూ సమస్యల రహిత గ్రామాలే లక్ష్యం

**గ్రామస్థాయిలోనే సమస్యల పరిష్కారానికి కృషి**

**ప్రణాళికతో ప్రత్యేక గ్రీవెన్స్, నాలుగు సందర్శనలు కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,మే22: జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను గ్రామస్థాయిలోనే వేగంగా పరిష్కరించి, రెవెన్యూ సమస్యల రహిత గ్రామాల నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి రెడ్డిగూడెంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)తో పాటు ఒక నెల–ఒక గ్రామం–నాలుగు సందర్శనలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో మొత్తం 57 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 23 అర్జీలు, గృహనిర్మాణం, పంచాయతీరాజ్ శాఖలకు ఆరు చొప్పున అర్జీలు అందాయి. ఆర్ అండ్ బీకి సంబంధించి 5, విద్యాశాఖకు 3, మైనింగ్, పోలీసు, డీఆర్‌డీఏ శాఖలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, పశు సంవర్ధక, పౌర సరఫరాలు, ఎస్ఈ – పీఆర్, రవాణా, ఏపీఎస్ ఆర్టీసీ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్ విభాగాలకు ఒక్కో అర్జీ అందింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజలవద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీ తనంతో కూడిన రెవెన్యూ సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారమైతే ప్రజలకు సమయం, వ్యయం తగ్గడమే కాకుండా పరిపాలనపై నమ్మకం మరింత పెరుగుతుందని అన్నారు. జీడీడీపీ, కీలక ప్రగతి సూచికలు (కేపీఐ) తదితరాల్లో జిల్లాను ముందువరుసలో నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరువూరు ఆర్‌డీవో ఎ.కుమార్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గోవధ నిషేధం చట్టాల పటిష్ట అమలు..

**అధికారులు సమన్వయంతో పనిచేయండి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,మే22: జిల్లాలో గోవధ నిషేధం, జంతు సంక్షేమ చట్టాలను పటిష్టంగా అమలు చేసేందుకు సమన్వయ శాఖల అధికారులు సమష్టిగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం రెడ్డిగూడెంలో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్, ఒక నెల–ఒక గ్రామం–నాలుగు సందర్శనలు కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు




సంవర్ధక శాఖ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవధ నిషేధ చట్టాల అమలులో రెవెన్యూ, పోలీస్, పశుసంవర్ధక తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అక్రమ రవాణా, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా జంతు వధపై చట్టపరంగా చేయదగినవి, చేయకూడని అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆవులు, దూడలు, ఒంటెల వధ నిషేధమని, చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. లైసెన్సు లేని వధ శాలలో లేదా అనుమతి లేని ప్రదేశాల్లో పశువులను వధించకూడదని.. ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు యానిమల్స్ యాక్ట్–1960 లేదా సంబంధిత నియమ నిబంధనలను ఉల్లంఘించకూడదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. ఎం.హనుమంతరావు, ఆర్‌డీవో ఎ.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్కార్ స్థాయి నటుడు జగన్

**తల్లిని, చెల్లిని గెంటేసిన మహానుభావుడు**

**రాజకీయం కోసం కుట్రలు, నాటకాలు అలవాటు**

**మంత్రి లోకేశ్ ఘాటు విమర్శలు**

అమరావతి,మే22: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అద్భుత నటుడని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. సినిమాల్లో నటిస్తే జగన్‌కు కచ్చితంగా ఆస్కార్ అవార్డ్ వస్తుందని ఎద్దేవా చేశారు. ఆస్తి కోసం సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారని.. ఇంకో చెల్లి తండ్రిని చంపి అన్యాయం చేశారంటూ మంత్రి ఆరోపించారు. సొంత జిల్లా ప్రజలను మోసం చేశారని.. సొంత బాబాయిని లేపేసి నెపం టీడీపీపై నెట్టారని మండిపడ్డారు. వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో లోకేశ్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. వైఎస్ వివేకాది గుండెపోటు కాదని.. గొడ్డలి పోటు అంటూ ఆరోపణలు గుప్పించారు. గతంలో జగన్ కోడికత్తి, గులకరాయి డ్రామాలు చూశామని.. మొన్న కడపలోనూ అలాంటి కుట్రే జరిగిందన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని.. తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టేది లేదని మంత్రి లోకేశ్



హెచ్చరించారు. రప్పా, రప్పా అంటే భయపడేవారు ఎవరూ లేరని.. మీ నాయకుడిని, వారి తండ్రినీ చూశామని వైసీపీ కార్యకర్తలకు చురకలు అంటించారు. ప్పా, రప్పాకు ఎండ్ కార్డ్ వేసే బాధ్యత తనదంటూ మంత్రి లోకేశ్ తేల్చి చెప్పారు. రెడ్ బుక్ అంటేనే భయపడుతున్నారని.. చివరకు ఎర్ర కారు చూసినా బెదిరిపోతున్నారని వైసీపీ నేతలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్ రెడ్డి వారంలో ఒక రోజు మాత్రమే ఏపీలో ఉంటున్నారని.. మూడు రోజులు బెంగళూరులో, మరో మూడు రోజులు హైదరాబాద్‌లో ఉంటున్నారని లోకేశ్ తెలిపారు. జగన్‌కు సీసీడీ (క్రెడిట్ చోరీ డిజార్డర్) వ్యాధి ఉందని.. వైసీపీ కుట్రలపై అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సందర్భంగా గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో జమ్మలమడుగుకు అనేక పరిశ్రమలు వస్తాయని తెలిపారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్‌ను 2029 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కష్టకాలంలో పసుపుజెండాకు అండగా నిలబడిన వ్యక్తి భూపేశ్ రెడ్డి అని మంత్రి ప్రశంసించారు. ఆయనకు మాటలు తక్కువ.. చేతలు ఎక్కువని కొనియాడారు. జమ్మలమడుగు జోష్ అదిరిపోయిందని.. గండికోటను, టీడీపీని ఎవరూ టచ్ చేయలేరని మంత్రి లోకేశ్ తేల్చి చెప్పారు.

# హత్యారాజకీయాలు జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య

**జగన్ చరిత్ర తెలిసిన వారికి ఇవన్నీ అర్థం అవుతాయి**

**వైఎస్ మరణం, వివేకా మరణంపై జగన్‌వైపే అనుమానాలు**

**జగన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన మంత్రి అచ్చన్నాయుడు**

అమరావతి,మే22:
హత్యా రాజకీయాలు, అక్రమాల్లో ఆరితేరిన ఘనుడు జగన్ అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన చరిత్ర చూస్తే ఇదే కనిపిస్తుందని అన్నారు. ఇటీవల వైఎస్ జగన్ ఇమీడియా సమావేశంలో చేసిన కొన్ని సంచలన వ్యాఖ్యలపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ కుటుంబంలో జరిగిన మరణాలకు సీఎం చంద్రబాబు నాయుడే కారణమంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ప్రవర్తన చూస్తుంటే 'అపరిచితుడు' సినిమా పాత్ర గుర్తుకొస్తోందని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ తాత వైఎస్ రాజారెడ్డిని ఎందుకు హత్య చేశారో ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైఎస్ కుటుంబం నడిపిన దమనకాండను, అరాచకాలను ఆనాటి బాధితుడు పార్థసారథిరెడ్డి స్వయంగా వివరించారని గుర్తుచేశారు. రాజారెడ్డి హత్య కేసులో నిందితులుగా ఉన్న వారందరినీ కాలక్రమేణా తుదముట్టించారు. అయితే, రాజారెడ్డి హత్యకేసులో ఉన్న వ్యక్తి ఇవాళ వైసీపీలోనే కొనసాగుతుండటం.. జగన్ ద్వంద్వ నీతికి నిదర్శనమని విమర్శించారు. వైఎస్ కుటుంబానికి ఉన్న క్రూరత్వం, అరాచకాల చరిత్ర ప్రస్తుత తరానికి పూర్తిగా తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు మాట్లాడిన రెండు రోజులకే వైఎస్ రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారంటూ జగన్ చేస్తున్న ప్రచారం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. ఆనాడు అసెంబ్లీలో చంద్రబాబు మాట్లాడిన మాటల అసలు సందర్భాన్ని వివరిస్తూ.. తిరుమల వేంకటేశ్వర స్వామికి ఎవరైనా కీడు తలపెడితే వారికి ఎప్పటికీ మంచి జరగదు అని మాత్రమే చంద్రబాబు అన్నారని గుర్తు చేశారు. ఆ మాటలను జగన్ ఇవాళ తన స్వార్థం కోసం



వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో వైఎస్సార్ మరణం వెనుక 'రిలయన్స్' సంస్థ పాత్ర ఉందంటూ నానా హంగామా చేసి.. ఇప్పుడు చంద్రబాబును లాగడంలో అర్థం లేదన్నారు. ఇప్పటికైనా జగన్ ఇలాంటి వక్రీకరణలు మానుకోవాలని హితవు పలికారు. జగన్ బాబాయ్, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి ఎలా చనిపోయారో, ఆ హత్య వెనుక ఎవరున్నారో రాష్ట్ర ప్రజలందరికీ స్పష్టంగా తెలుసని అచ్చెన్నాయుడు అన్నారు. మొదట గుండెపోటు అని నమ్మించే ప్రయత్నం చేసి, ఆపై గొడ్డలితో నరికి చంపిన చరిత్ర వారిదేనని, అందుకే వైసీపీని తాము 'గొడ్డలి పార్టీ' అని పిలుస్తున్నామని స్పష్టం చేశారు. ఐదేళ్లు అధికారంలో ఉండి కూడా వివేకా హంతకులను ఎందుకు పట్టుకోలేకపోయారో జగన్ సమాధానం చెప్పాలని నిలదీశారు. వివేకానంద కూతురు సునీతను అడిగితే నిజాలు చెబుతుందన్నారు. హత్యారాజకీయాల్లో ఆరితేరిన జగన్ వైఎస్ మరణంలోనూ పాత్ర ఉందని ఆనాడు లోకం కోడై కూసిందన్నారు.

## అమరావతిపై విషం చిమ్ముతున్న జగన్

**మావిగన్ పేరుతో సొంత డబ్బా**

**జగన్ వ్యవహార శైలితో ప్రజలు నవ్వుకుంటున్నారు**

**విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వ్యాఖ్య**

విజయవాడ,మే22: ప్రజాధాని అమరావతిపై జగన్ విషం చిమ్ముతున్నారని.. ఆయన తన విషపు కళ్లతో అద్భుతమైన రాజధానిని చూస్తారని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వ్యాఖ్యానించారు. 'మావిగన్' పేరు చెప్తే సీఎం చంద్రబాబు నాయుడికి గుండె నొప్పి వస్తుందని అంటున్నారని.. మావిగన్‌తో జగన్ కామెడీ పీస్‌గా మిగిలిపోతారని ఎంపీ చిన్ని వ్యంగ్యంగా అన్నారు. ఆంధ్రాకు ఏదైనా బ్రాండ్ ఉందంటే అది చంద్రబాబు నాయుడేనని..వచ్చే ఎన్నికల్లో జగన్‌కు ఆ 11 సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి శాంతిదూత ప్రవచనాలు చేస్తున్నారని టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మండిపడ్డారు. జగన్ నిన్న గురువారం నిర్వహించిన ప్రెస్ మీట్ చూసి రాష్ట్ర ప్రజలు ఆశ్చర్యపోయారని అన్నారు. జగన్ కుటుంబ చరిత్ర తెలియనివారు లేరని.. ప్రెస్ మీట్‌లో ఆయన మాటలు విని ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. జగన్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు ఎంపీ చిన్ని కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం బాధాకరమని.. ఆయన మృతిపై జగన్‌కు అనుమానాలు ఉన్నాయన్నారు. అయితే, రాజశేఖర్ రెడ్డి పార్థివదేహం ఇంటికి రాకముందే ముఖ్యమంత్రి పదవి కోసం జగన్ సంతకాల సేకరణ చేశారన్నారు. ఇదే విషయాన్ని చాలామంది సీనియర్ నేతలు తనకు చెప్పారని.. వారంతా ఇప్పుడు వైసీపీలోనే ఉన్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో రౌడీయిజం రాజ్యమేలిందని ఎంపీ చిన్ని ఆరోపించారు. వైఎస్ వివేకానంద రెడ్డి సౌమ్యుడని.. ఆయన్ను దారుణంగా హత్య చేశారన్నారు. వివేకా హత్య కేసుపై ఫ్యాన్ పార్టీ అధినేత మొదట సీబీఐ విచారణ కోరారని, తర్వాత మళ్లీ వెనక్కి తగ్గారని ఎంపీ చెప్పుకొచ్చారు. సీబీఐ విచారణ అంతా జగన్ కుటుంబ సభ్యుల చుట్టే తిరుగుతోందని పేర్కొన్నారు. వైసీపీ గొడ్డలి పార్టీ కాబట్టి అదే గుర్తును పెట్టుకుంటే బాగుంటుందని ఎంపీ చిన్ని ఎద్దేవా చేశారు. వంగవీటి రంగా మానవతావాది అని తాను ఘంటాపథంగా చెబుతానని.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని ఎంపీ చెప్పుకొచ్చారు. రంగా హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తికే వైసీపీ జిల్లా అధ్యక్షుడి పదవిని జగన్ ఇచ్చారని ఆయన మండిపడ్డారు. ఈరోజు విజయవాడ ప్రశాంతంగా ఉందంటే దానికి కారణం సీఎం చంద్రబాబు నాయుడేనని చిన్ని కొనియాడారు. మంత్రి నారా లోకేశ్‌ను చూసి జగన్ ఎన్నో విషయాలు నేర్చుకోవాలని ఎంపీ చిన్ని హితవుపలికారు.

# మావిగన్ పేరుతో మభ్యపెట్టే యత్నం

**ఐదేళ్లలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్**

**గొడ్డలి పార్టీ నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

కర్నూలు,మే22: మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్లలో అమరావతిని నాశనం చేయడమే కాకుండా.. ప్రస్తుతం మావిగన్




పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. శుక్రవారం తుగ్గలి మండలం జొన్నగిరిలో టీడీపీ కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన వైకాపా.. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. గొడ్డలి పార్టీ నాయకుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత తెదేపా శ్రేణులపై ఉందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలని పార్టీ నేతలకు మంత్రి సూచించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి పెట్టుబడి పెట్టాలంటే ఎవరు రాలేని పరిస్థితి ఉండేదని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. ఇప్పుడు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు పోటీపడి ముందుకు వస్తున్నారన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే మైనింగ్ శాఖలో రూ. 4 వేల కోట్లు అధికంగా రాబడి వచ్చిందని తెలిపారు. చంద్రబాబు నాయుడు పరిపాలన విధానాన్ని చూసి భారత దేశంలో వచ్చిన పెట్టుబడులలో 25 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. జొన్నగిరిలో జియో మైసూర్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థ.. బంగారు శుద్ధి, ఉత్పత్తికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యంత్ర సామాగ్రిని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఒకటన్ను ముడి సరుకు నుంచి ఒక గ్రాము బంగారం వస్తుందన్నారు. ప్రస్తుతం 300 మీటర్ల వరకు తవ్వారని... భవిష్యత్తులో రెండు కిలోమీటర్ల వరకు తవ్వకాలు జరుపనున్నట్లు చెప్పారు. దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు ఇది అని అన్నారు. అనంతపురం జిల్లా రామగిరి ప్రాంతంలో కూడా గోల్డ్ మైన్స్‌ను గుర్తించినట్లు తెలిపారు. బీచ్ శాండ్ ద్వారా ఖనిజ సంపదను గుర్తించడం జరిగిందన్నారు. గ్రానైట్, క్వార్ట్జ్‌కు బాగా డిమాండ్ ఉందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో మైనింగ్ దోపిడీ జరిపి జేబులు నింపుకున్నారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ పరిశ్రమను వచ్చే నెల 27న సీఎం చంద్రబాబు ప్రారంభోత్సవం చేస్తారని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ తుగ్గలి నాగేంద్ర, నాయకులు సాంబశివారెడ్డి మనోహర్ చౌదరి, పురుషోత్తం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జూలై నుంచే అందుబాటులోకి భోగాపురం

**అక్కడి నుంచే విమాన సర్వీసుల రాకపోకలు**

అమరావతి,మే22:
జులై 8వ తేదీ నుంచి భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. జులై 5వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. జులై 8వ తేదీ నుంచి తమ విమానాలన్నీ భోగాపురం నుంచే నడుస్తాయని పలు విమానయాన సంస్థలు ఇప్పటికే ప్రకటించాయి. జులై 8వ తేదీ నుంచి అల్లూరి సీతారామరాజు విమానాశ్రయానికి రావాలని ఇప్పటికే తమ ప్రయాణికులకు సర్క్యులర్లు జారీ చేశాయి. 2026 జులై 8వ తేదీ నుంచి స్కూట్ ఎయిర్‌లైన్స్‌కు సంబంధించిన అన్ని విమానాలు విశాఖపట్నం విమానాశ్రయం నుంచి కాకుండా.. కొత్తగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి నడుస్తాయని స్కూట్ ఎయిర్‌లైన్స్ సర్క్యులర్ జారీ చేసింది. విమానాశ్రయం మారినప్పటికీ, ఎయిర్‌పోర్ట్ కోడ్ 'ప్రజ' గానే కొనసాగుతుందని తెలిపింది. చెక్–ఇన్ కౌంటర్లు, స్కూట్ ఎయిర్‌లైన్స్ కౌంటర్లు కొత్త విమానాశ్రయంలోని టెర్మినల్ 1 లోపల ఉంటాయని విమానయాన సంస్థ వెల్లడించింది. విమానం బయలుదేరే సమయానికి 2.5 గంటల (150 నిమిషాలు) ముందే చెక్–ఇన్ కౌంటర్లు తెరవబడతాయని తెలిపింది. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం (భోగాపురం) విశాఖపట్నం సిటీ సెంటర్ నుంచి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రయాణికులు ఎలాంటి ఆలస్యం లేకుండా చెక్–ఇన్ పక్రియలను పూర్తి చేసుకోవడానికి.. విమానం టైం కంటే కనీసం 120 నిమిషాల ముందే ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోవాలని స్కూట్ ఎయిర్ లైన్స్ సంస్థ సూచించింది.

## జి పి ఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన నూకల వేణుగోపాల్ రెడ్డి

### క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి: కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి

మిర్యాలగూడ డివిజన్ మే 22 (సాక్ష్యం న్యూస్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ



జూనియర్ కళాశాల గ్రౌండ్ మిర్యాలగూడ నందు నూకల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జి పి ఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ని నూకల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి టోర్నమెంట్ ని ప్రారంభించడం జరిగింది. గత సంవత్సరం ఎన్ వి ఆర్ యూత్ & బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో జి పి ఎల్ సీజన్ 1 ను ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సంవత్సరం కూడా యువతను ప్రోత్సహిస్తూ జిపిఎల్ 2 ను నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూకల వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎన్ వి ఆర్ యూత్ మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ వారు యువతకు క్రీడా ప్రోత్సాహంతోపాటు యువతను సన్మార్గంలో నడిపించడానికి ఇటువంటి టోర్నమెంట్ తో పాటు జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు పిల్లలకు ఉదయం ఉచిత సమ్మర్ వాలీబాల్ మరియు హ్యాండ్ బాల్ కోచింగ్ తో పాటుగా చిన్నపిల్లలకు ఫిజికల్ ఫిట్నెస్ గేమ్స్ ఆడిపిస్తూ ప్రతి ఒక్కరికి ఒక గుడ్డుతో పాటుగా పౌష్టిక ఆహారం మరియు ఫ్రూట్స్ ఇవ్వడం జరుగుతుంది.

ఇప్పుడు ఉన్న సాంకేతిక యుగంలో పిల్లలకు ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు హార్మోన్ ఇన్ బ్యాలెన్స్ ఉంటున్నది కావున క్రీడాపూత్సాహం చాలా అవసరం వారి మానసిక ధైర్యానికి దేహ దారుణ్యానికి భవిష్యత్తులో వారి జీవితం లో ఎటువంటి కష్టాలు మానసిక ఒత్తిడిలను తట్టుకొని సమాజం లో నిలబడటానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతా యని తెలియజేశారు.నూకల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిపిఎల్ టు క్రికెట్



టోర్నమెంట్ నియోజకవర్గంలో ఎంతో మంది క్రీడాకారులని వారి ప్రతిబని వెలికితీస్తూ రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగే విధంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది . అదే విధంగా మునుముందు జిల్లా రాష్ట్ర స్థాయి క్రీడ మరియు వివిధ రంగాలలో పోటీలు నిర్వహించి ఇక్కడి నుండి జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే విధంగా తయారు చేయటమే మా చారిటబుల్ ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు మా ట్రస్టు ఎప్పుడు వెన్ను తట్టి ప్రోత్సహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీ ముదిరెడ్డి నర్సిరెడ్డి ఆరో వార్డు కౌన్సిలర్ ఆడోత్అశోక్ నాయక్ ఫిజికల్ డైరెక్టర్ కన్నెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి ఐదో వార్డ్ కాంగ్రెస్ ఇన్చార్జి జవహర్ నాయక్ ఆర్గనైజర్ గడగోజు అశోక చారి లక్ష్మణ్,మహేష్ ,నాగరాజు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పనుల శంకుస్థాపనకు పీఠాధిపతి

యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్..
శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సర అధిక జ్యేష్ఠ శుద్ధ సప్తమి నేడు శనివారం ఉదయం గం. 9:37 నిమిషములకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వేద పాఠశాల, దేవస్థాన ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమములు ★కంచి కామకోటి పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర







సరస్వతి స్వామి వారి పర్యవేక్షణలో మహాదాశీస్సులతో అత్యంత వైభవంగా నిర్వహింపబడును. ఇట్టి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మధ్యాహ్నం కంచి కామకోటి పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు విచ్చేయగా దేవస్థాన ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చకులు, వేద పండితులు వేదమంత్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికినారు. తదుపరి దేవస్థాన అధికారులు స్వామి వారి దర్శన ఏర్పాట్లు గావించిరి. స్వామివారి దర్శనానంతరం కళావేదిక యందు శ్రీ స్వామి వారు భక్తులనుద్దేశించి అనుగ్రహభాషణం చేసినారు. ఈ కార్యక్రమములలో దేవాదాయ ధర్మాదాయ శాఖ డైరెక్టర్ ఎం. హనుమంతరావు ఐ.ఏ.ఎస్, కార్యనిర్వాహణాధికారి జె. భవాని శంకర్ ఐ.ఏ.ఎస్, అనువంశిక ధర్మకర్త శ్రీ. బి. నరసింహమూర్తి, ఉప కార్య నిర్వహణాధికారి, సహాయకార్యనిర్వహణాధికారులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఇందుగుల గ్రామంలో ఆర్థిక అవగాహన కార్యక్రమం

### ఆర్థిక అవగాహన సురక్షిత భవిష్యత్తుకు పునాది

మాడుగులపల్లి మే 22 సాక్ష్యం;
మాడుగులపల్లి మండలంలోని ఇందుగుల గ్రామంలో శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ) – మనీ వైజ్




ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ కన్వర్సేషన్ కార్యక్రమాన్ని నల్లగొండ కోఆర్డినేటర్ ఉయ్యాల శివ నిర్వహించారు.ఈ సందర్భంగా పిఎంఎస్బివై (ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన) పిఎంజెజెబివై(ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన) పథకాల ప్రయోజనాలను గ్రామ ప్రజలకు వివరించారు.

అలాగే ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ క్రైమ్స్,సైబర్ ఫ్రాడ్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ,మోసాల నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి మండల అసోసియేట్లు అలంపల్లి ఇందిరా,కర్ణాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

యాదగిరిగుట్ట సాక్షి న్యూస్:
యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన సుంచు శ్రీనివాస్ ( 58 ) అనే వ్యక్తి వడదెబ్బకు గురై శుక్రవారం మృతి చెందిన సంఘటన యాదగిరిగుట్టలో చోటుచేసు కుంది . పాత గుట్ట ఆలయానికి వెళ్లే దారిలో ఒక చిన్న రేకుల షెడ్డులో ఆయన ఒక దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో వడగాలులు ఎండల తీవ్రతకు రెకుల షెడ్డు వేడికి ఆయన తీవ్రమైన అస్వస్థతకు గురయ్యారు గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో ఉండడంతో పాటుగా తీవ్రమైన ఎండలతో వడదెబ్బ తగిలి ఆయన ఒక్కసారిగా అస్వస్థతకు గురై సోమసిలి పడిపోయారు.



దీంతో అక్కడున్నవారు గమనించి ఆయనను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు ఆయనను పరిశీలించిన అనంతరం మృతి చెందినట్లు ధృవీకరించారు తీవ్రమైన ఎండలతో వడదెబ్బకు గురై 58 సంవత్సరాల వయసుగల సుంచు శ్రీనివాస్ మృతి చెందినట్లు వారు తెలిపారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం అధికారులు తగిన విధంగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

### కోదాడలో ప్రత్యేక డ్రైవ్.. ఐదు బైక్‌లు సీజ్, కేసులు నమోదు

కోదాడమే22(సాక్ష్యం):
మైనర్ల చేతికి వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు, వాహన యజమానులపై కఠిన చర్యలు తప్పవని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల అమలులో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మైనర్లు నడుపుతున్న ఐదు ద్విచక్ర వాహనాలను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేశారు. వాహనాలను సీజ్ చేసి, సంబంధిత తల్లిదండ్రులకు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. చిన్న వయస్సులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

అలాగే రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై కూడా పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. నిబంధనలు ఉల్లంఘించిన పలువురు వాహనదారులకు చలాన్లు విధించినట్లు సీఐ తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, మైనర్లకు వాహనాలు అప్పగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ



శివశంకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సుధీర్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, నరహరి, ఘంటా సత్యనారాయణ కానిస్టేబుల్ లు నాగేందర్, సుధాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వడ దెబ్బ తాకి వ్యక్తి మృతి..

వర్ధన్నపేట డివిజన్, మే 22(సాక్ష్యం న్యూస్):
రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కోరం కేశవరెడ్డి (56) అనే వ్యక్తి వడదెబ్బకు గురై శుక్రవారం మృతి చెందిన సంఘటన గ్రామంలో చోటుచేసుకుంది. ఎండలు తీవ్రంగా ఉండడంతో వడగాలులు ఎండల తీవ్రతకు తీవ్రమైన అస్వస్థతకు కేశవరెడ్డి గురయ్యారు. గత వారం రోజులుగా ఎండలు తీవ్రంగా ఉండటం తో ఎండ వడదెబ్బ తగిలి ఆయన ఒక్కసారిగా అస్వస్థతకు గురై సోమ్మసిల్లి పడిపోయారు. దీంతో అక్కడున్న వారు గమనించి ఆయనను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.



## పెన్షన్లపై జగన్ అబద్ధాల ప్రచారం

వైసిపి హాయంలోనే 11 లక్షలు తొలగింపు
మండిపడ్డ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి,మే22: పెన్షన్‌లపై మాజీ సీఎం వైఎస్ జగన్ అవాస్తవాలు మాట్లాడుతున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు హయాంలో 6 లక్షల పెన్షన్లు తొలగించారని జగన్ పచ్చి అబద్ధం చెప్పారన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో ఏకంగా 11 లక్షల మంది నిరుపేదల పెన్షన్లను నిర్దాక్షిణ్యంగా తొలగించిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మృతిచెందిన వారి పెన్షన్లు మాత్రమే రద్దయ్యాయని వివరించారు. కూటమి ప్రభుత్వంలో 22 నెలల్లో కొత్తగా 2.50 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తే.. 6 లక్షల పెన్షన్లు తొలగించారని జగన్ అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి ÷ర్ అయ్యారు. ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో పెన్షన్ల కోసం రు.91 వేల కోట్లు ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వంలో 22 నెలల్లోనే రికార్డు స్థాయిలో రూ.63,157 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. జగన్ రెడ్డి అబద్ధపు ప్రచారాలను రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మవద్దని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు

## విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం

### తొలిసారిగా ఏర్పాటు చేసిన ఎపి ప్రభుత్వం

### లాంఛనంగా ప్రారంభించిన హోంమంత్రి అనిత

విశాఖపట్నం,మే22:
విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హోం మంత్రి




వంగలపూడి అనిత పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. దేశంలోనే మొదటిసారిగా హోంగార్డులకు ప్రత్యేక ఆరోగ్య బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తోంది. సుమారు రూ.33 లక్షల వరకు బీమా కవరేజ్‌ను పొందవచ్చు. హోం మంత్రి అనిత ప్రోత్సాహంతో మొదటి విడతగా 975 మంది హోంగార్డులకు ఆరోగ్య బీమాను అందించనున్నారు. ఈ బీమా పథకం కింద భర్త, భార్య, ఇద్దరు పిల్లల వరకు కవరేజ్ ఉంటుంది. ఈ సందర్భంగా హోం మినిస్టర్ అనిత మాట్లాడుతూ.. పోలీసు వారికి వర్తించే ఆరోగ్య భద్రత.. హోంగార్డులకు వర్తించకపోవడం, వారి వేతనాలు తక్కువగా ఉండటం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఏడాది రూ.3 లక్షల నుంచి రూ.33 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. దీని ద్వారా సుమారు 3,140 మంది లబ్ది పొందనున్నారని తెలిపారు. హోంగార్డుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పూర్తి ఉచితంగా ఈ బీమా సదుపాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. విధుల్లో మరణించిన హోంగార్డుల కుటుంబాలకు తిరిగి ఉద్యోగం కల్పించే పరిస్థితి లేనందున.. ఆ కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా ఈ ఆరోగ్య బీమా ఎంతో సహాయపడుతుందని హోం మంత్రి అనిత వివరించారు.

## రెండో వారం 'నో వెహికల్ డే' పాటించిన నిమ్మల

### పాలకొల్లు నుంచి రైలులో విజయవాడకు రాక

### అక్కడి నుంచి సైకిల్‌పై పార్టీ కార్యాలయానికి చేరిక

పాలకొల్లు,మే22: రెండో వారం 'నో వెహికల్ డే' సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు రైలులో ప్రయాణించారు. శుక్రవారం పాలకొల్లు నుంచి ట్రైన్‌లో సాధారణ ప్రయాణికులతో కలిసి




విజయవాడకు మంత్రి చేరుకున్నారు. రామవరప్పాడు రైల్వే స్టేషన్ నుంచి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం వరకు సైకిల్‌పై వెళ్లారు. వరుసగా రెండో వారం కూడా నో వెహికల్ డే సందర్భంగా సుమారు 18 కిలోమీటర్ల మేర మంత్రి నిమ్మల సైకిల్ తొక్కారు. తాడేపల్లి దగ్గర నిమ్మలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఒకే సైకిల్‌పై ఇద్దరూ కూడా పార్టీ కార్యాలయానికి వెళ్లారు. జగన్ ఒక పిచ్చి తుగ్లక్ అంటూ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మావిగన్ అంటే కూటమి భయపడటం లేదని.. ప్రజలే భయపడు తున్నారని తెలిపారు. అధికారం కోసం జగన్ ఎంతకైనా తెగిస్తారని మండిపడ్డారు. హత్యా రాజకీయాలు జగన్‌కు అలవాటన్నారు. అమరావతిలో జరుగుతున్న పనులు చూసి వైసీపీ అధినేతకు భయం మొదలైందని.. అందుకే అమరావతిపై విషం కక్కుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మళ్లీ సీఎం అయితే పొట్టేలు తలల స్థానంలో ప్రజల తలలు నరుకుతారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 11 సీట్లు కూడా రావని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## నీచ రాజకీయాలు జగన్‌కు అలవాటే

**తండ్రి శవం ఉండానే సిఎం కోసం పైరవీ**

**ఐదేళ్ల పాలనలో ఎపిని భ్రష్టు పట్టించిన ఘనుడు**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు**

అమరావతి,మే22: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ది కోసం ఎంతటి నీచానికైనా దిగుతారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత తండ్రి మరణాన్ని సైతం రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం జగన్‌కే చెల్లిందని, ఆయన వైఖరి అత్యంత బాధాకరమని విమర్శించారు. అమరావతిలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జగన్ గత ఐదేళ్ల పాలనపై, ఆయన రాజకీయ శైలిపై నిప్పులు చెరిగారు. తండ్రి చావును కూడా రాజకీయ ప్రయోజనాలకు జగన్ వాడుకోవటం బాధాకరం. 5ఏళ్లు సీఎంగా ఉండి తండ్రి, బాబాయ్ హత్యపై అనుమానాలు ఎందుకు నివృత్తి చేయలేదు. అధికాకంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించి, ఇప్పుడు అధికారం పోయేసరికి ప్రజల్లో సానుభూతి కోసం 'బీద ఏడుపులు' ఏడవడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజల్లో సానుభూతి పొందే ఆలోచనలు విరమించుకుని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యమైతే జగన్ కే మంచిది. జగన్ పరిపాలన, అరాచకాలను అసహ్యించుకునే.. 2024 ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారు. చంద్రబాబు నిర్ణయాలు నేటి తరంతో పాటు భవిష్యత్తు తరాలకూ ఉపయోగపడేలా ఉంటాయి. మూడు రాజధానులంటూ ప్రజల్లో



తిరస్కరణకు గురయ్యారు.. ఇప్పుడు అమరావతి అభివృద్ధి చూసి ఓర్వలేక మావిగన్ అంటూ వితండవాదం చేస్తున్నారు. రాష్ట్రానికి, రాష్ట్రప్రజలకూ నష్టం చేసే నిలకడలేని జగన్ మాటలను ఎవరూ విశ్వసించరని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అమరావతి నిర్మాణంతో జగన్ తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు.

# చివరి గింజ వరకు కొంటాం

– రెవెన్యూ అదనపు కలెక్టర్ రాములు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (సాక్ష్యం) మే 22 : రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని,ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా చేయడం లేదని కొందరు చేస్తున్న ప్రచారాలను రైతులు నమ్మదని రెవెన్యూ అదనపు కలెక్టర్ రాములు అన్నారు. స్థానిక మార్కెట్ కార్యాలయం లో అదనపు కలెక్టర్ చంద్రయ్య తో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాల్లో 1.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని భద్రపరిచేందుకు గోదాములు ఉన్నాయన్నారు. అంతే కాకుండా పెద్దపల్లి జిల్లాలో 20, కరీంనగర్ జిల్లా 20 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిలువ చేసేందుకు అనుమతి ఉందని తెలిపారు. 2025-26 సంవత్సరంలో 85,2500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. లారీలు, హమాలీలు, గన్ని బ్యాగుల కొరత లేదని తెలిపారు. అక్కడక్కడ కొంత హమాలీ సమస్య ఉంటే బీహార్ కు చెందిన హమాలీ అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టి కి తీసుకొని వస్తె వెంటనే పరిష్కరిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యశీ జిల్లా లోని అధికార యంత్రాంగం రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు.

# వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

– సర్పంచ్ దాసరి రమేష్




ఖానాపురం మే22(సాక్ష్యం న్యూస్ ) : రాష్ట్రంలో ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ పిలుపునిచ్చారు. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయని, ముఖ్యంగా మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎవరూ అవసరం లేకుండా బయటకు రావద్దని సూచించారు. ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు.నీరు ఎక్కువగా తాగాలి. దాహం వేయకపోయినా ప్రతి గంటకు ఒక గ్లాసు మంచినీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు తాగాలి.ఎండ సమయంలో బయటకు వెళ్లొద్దు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగడం మానుకోవాలి. తప్పనిసరి అయితే గొడుగు, టోపీ, తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలి.

**లక్షణాలు గుర్తించాలి :**

తీవ్రమైన తలనొప్పి, వాంతులు, కళ్లు తిరగడం, చర్మం పొడిబారడం వడదెబ్బ లక్షణాలు. ఇలాంటివి కనిపిస్తే వెంటనే నీడకు చేర్చి, శరీరంపై తడి గుడ్డ వేసి, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఎండలోకి వెళ్లకుండా చూసుకోవాలి. ఆల్కహాల్, కాఫీ మానేయాలి, ఇవి శరీరంలో నీటిని తగ్గిస్తాయి.గ్రామంలో ఎవరికైనా అస్వస్థతగా అనిపిస్తే వెంటనే పంచాయతీ కార్యాలయానికి గానీ మా పాలకవర్గం సభ్యులకు లేదా వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సర్పంచ్ దాసరి రమేష్ కోరారు. ఒక్కరి ప్రాణం పోయినా అది గ్రామానికే నష్టం. అందరూ జాగ్రత్తగా ఉండండి" అని సర్పంచ్ దాసరి రమేష్ విజ్ఞప్తి చేశారు.

## మోడల్ స్కూల్ జూనియర్

# కాలేజీ అడ్మిషన్ కోసం కర్రపత్రం పంపిణీ



నారాయణ ఖేడ్ మే 22( సాక్ష్యం న్యూస్ ) నాగల్గిద్దా మండలం పి. యం. శ్రీ మోర్గి మోడల్ స్కూల్ ఉ జూనియర్ కాలేజీ లో ఇంటర్ అడ్మిషన్స్ ప్రారంభం అయిన్నాయి అని ప్రిన్సిపాల్ టి సువర్ణ తెలిపారు. ఇందులో భాగంగా ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ మే 13 నుండి 25వరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితా విడుదల 26మే ఎంపికైన అభ్యర్థుల జాబితా, మెరిట్ రిజర్వేషన్ ఆధారంగా 27మే అసలు ధృవపత్రాల పరిశీలన 28 నుండి 30మే వరకు తరగతులు01జూన్ నుండి ప్రారంభం అవుతాయి. అని పాఠశాల బృందం సాయి కుమార్, పందరి గణపతి, మాణిక్యం బడిబాట కార్యక్రమం నిర్వహించి తల్లిదండ్రులకు కరపత్రాలు ఇవ్వడం జరిగింది. https://tgms.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుకోవాలి అని కోరారు.

# ప్లాట్ ఆ గుంటన తెలిసే పరిస్థితి లేదు

– ఫార్మ్ ల్యాండ్ పేరుతో మోసం

– రియల్ ఎస్టేట్ మాఫియా చేతిలో ప్రజలు మోసపోవద్దు



నారాయణ ఖేడ్ మే 22( సాక్ష్యం న్యూస్) నారాయణఖేడ్ నియోజక వర్గం వివిధ మండలాల్లో మండల కేంద్రలలో మరియు గ్రామాలలో వందల ఎకరాలలో ఫార్మ్ ల్యాండ్ ఏర్పడ్డాయి ఫార్మ్ ల్యాండ్ పేరుతో మొక్కలు నాటి ఇలా డెవలప్మెంట్ చేస్తామని చెప్తూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు అందులో ఒక సమస్య ఏందంటే గుంటగ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు కానీ ఫార్మ్ ల్యాండ్ కి వెళితే పలకల మీద గుంట మరియు ప్లాట్ అని రాయడం జరిగింది అసలు అది గుంటన లేదా ప్లాట్ ఆ ప్లాట్ అయితే ఫార్మ్ ల్యాండ్ పేరు ఎందుకు వాడుతున్నారు ఫ్లాట్ అయితే లేఅవుట్ పర్మిషన్ తీసుకొని ప్లాట్లుగా అమ్మాలే కానీ అలా జరగడం లేదు ఈ విషయం అధికారులకు పట్టి పట్టనట్టుగా వివరిస్తున్న పరిస్థితి ఉంది రియల్ ఎస్టేట్ యజమాన్యాల లాభాల కోసం ప్రజల రక్తం పిండి పిప్పి చేసే విధంగా రియల్ ఎస్టేట్ యజమాన్యం ప్రజలను మోసం చేస్తూన్నారు ఒక దగ్గర భూమి చూయించి మరో దగ్గర రిజిస్ట్రేషన్ కూడా చేస్తూ మోసం చేస్తున్నారు కావున నారాయణఖేడ్ నియోజకవర్గంలో వివిధ మండలాల్లో ప్రజలను మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియను అరికట్టే విధంగా అధికారులు చొరవ తీసుకొని సర్వేలు చేసి గుంటల వారిగా రిజిస్ట్రేషన్ ఆపాలని డిమాండ్ చేశారు

## సర్మాన్‌కుంట తండాలో

# గిరిజన సంక్షేమ శాఖ అవగాహన కార్యక్రమం



మెదక్ జిల్లా, టేక్మాల్, మే 22,(సాక్ష్యం న్యూస్ ) అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలో ని సర్మాన్‌కుంట తండాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యుఓ ఎస్. యాదయ్య, ఎంపీడీఓ రియాజుద్దీన్, తహసీల్దార్ తులసిరాం, మండల వైద్య అధికారులు, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ, పారిశుధ్యం, విద్య ప్రాధాన్యతతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్మాన్‌కుంట తండా ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల

# సమస్యలపై నారాయణఖేడ్ యమ్ ఆర్ఓకు బీజేపీ వినతిపత్రం




నారాయణ ఖేడ్ మే 22( సాక్ష్యం న్యూస్ ) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మండల రెవెన్యూ అధికారి (యమ్ ఆర్ ఓ ) గారికి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ మరియు పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ సంయుక్తంగా మాట్లాడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో అధికారుల నిర్లక్ష్యం, కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల అన్నదాతలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రోడ్డు ఎక్కిన తర్వాత స్పందించడం కాదు... కొనుగోలు కేంద్రాల్లో వారి కన్నీళ్లు తుడువాల్సిన కనీస బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని సిందోల్ దశరథ్ డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలలో తక్షణమే సరిపడా వేయింగ్ కాంటాలు, గన్ని బ్యాగులు, హమాలీలు, మరియు లారీలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని. తరుగు, తేమ, మరియు తాలు పేరుతో రైతులను నిలువునా మోసం చేస్తున్న దళారులపై, అలాగే కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడుతున్న అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పంట తడిసిపోకుండా రైతులకు తగినన్ని తార్పాలిన్లను (పట్టాలను) అందుబాటులో ఉంచాలి.ధాన్యం లిఫ్టింగ్ (రవాణా) చేసిన వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా, వారం రోజుల వ్యవధిలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి. రాత్రింబవళ్లు కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి వేచి ఉండాల్సి రావడం బాధాకరం. ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం తక్షణమే స్పందించి ఈ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుంది.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పట్నం మాణిక్, సచిన్, అశోక్, పవన్, కృష్ణ, బాయిని శ్రీనివాస్,రవి యాదవ్,మోహన్, నవీన్ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# టేక్మాల్‌లో రైతుల ఆందోళన ఉద్ధృతం

– భక్తుల వీరప్ప ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ధర్నా – రైతులకు అండగా ఉంటామని తహసీల్దార్ తులసిరాం హామీ





మెదక్ జిల్లా, టేక్మాల్, మే 22,(సాక్ష్యం న్యూస్ ) టేక్మాల్ మండల కేంద్రంలో రైతుల ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప ఆధ్వర్యంలో రైతులు భారీ ధర్నా నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు మండిపడ్డారు. రైతులు పండించిన ప్రతి గింజను వెంటనే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నా సందర్భంగా తహసీల్దార్ తులసిరాం రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి ప్రతి రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధర్నా కారణంగా కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, టేక్మాల్ కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిద్దన్న, మంగలి మాణిక్యం, శ్రీను, ఎలకుర్తి మాజీ సర్పంచ్ లకావత్ మోహన్, రమేష్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లో ఘనంగా

# ఆదం విజయకుమార్ జన్మదిన వేడుకలు

– సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు



సికింద్రాబాద్, మే 22 (సాక్ష్యం): సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు ఆదం విజయకుమార్ జన్మదిన వేడుకలు నగరంలోని పలు ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లాలాపేట్‌కు చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు గర్ష మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆకుల సంపత్ కుమార్, చందుపట్ల సంజయ్ కుమార్, చందుపట్ల అరవింద్ తదితరులు పాల్గొని ఆదం విజయకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆదం విజయకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# రాయపర్తి విద్యార్థికి డీమ్డ్ యూనివర్సిటీ అవార్డు

– ఆనందోత్సాహలతో ఆరుట్ల కుటుంబ సభ్యులు

– అభినదించిన గ్రామస్తులు




వర్దన్నపేట డివిజన్ (రాయపర్తి)మే 22,(సాక్ష్యం న్యూస్ ): రాయపర్తి మండల కేంద్రానికి చెందిన సన్నూర్ దేవస్థాన ముఖ్య అర్చకులు ఆరుట్ల రామకృష్ణమా చార్యుల కుమారుడు ఆరుట్ల శ్రీధర్ చార్యులకు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం (డీమ్డ్ యూనివర్సిటీ) కాంచీపురం వారిచే అవార్డు అందు కోవడం ఆరుట్ల కుటుంబ సభ్యులు, రాయపర్తి మండల ప్రజలు శ్రీధర్ చార్యులకు అభినందించి శుభాకాంక్షలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం మెరిట్ సాధించిన బ్రాహ్మణ విద్యార్థి విద్యార్థినిలకు మెడల్స్, స్కందగిరి సుబ్రహ్మణ్యస్వామి దేవాలయము యందు పురస్కరించడం జరిగింది. బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ (బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్ట్)డి.నీలకంఠం, వర్కింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్ రావు, కన్వీనర్ డాక్టర్ వింజమూరి సుధాకర్, జనరల్ సెక్రెటరీ గార్ల నేతృత్వంలో శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం (డీమ్డ్ యూనివర్సిటీ) కాంచీపురం వారి ఆధ్వర్యంలో రాయపర్తి రామాలయం, సన్నూరు శ్రీ స్వయం వ్యక్త వెంకటేశ్వర స్వామి దేవాలయం ముఖ్య అర్చకులు ఆరుట్ల రామకృష్ణమాచార్య కుమారుడు ఆరుట్ల శ్రీధరా చార్యులకు మెడల్ మరియు అవార్డు ప్రధాన ఉత్సవం ఇవ్వడం జరిగింది. తొర్రూరు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఓలేటి లచ్చన్న ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

## వారసత్వ కట్టడాల సంరక్షణకు

# ప్రజల సహకారం అవసరం: అధికారులు

– పిల్లలమర్రిలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహణ

మహబూబ్‌నగర్, మే 22 ( సాక్ష్యం బ్యూరో ) ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పిల్లలమర్రి వద్ద జిల్లా పర్యాటక శాఖ, వారసత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలమర్రి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారసత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి, పిల్లలమర్రి మ్యూజియం సిబ్బంది, జిల్లా పర్యాటక శాఖ అధికారులు, టూరిజం సిబ్బంది పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వారసత్వ కట్టడాల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వారసత్వ ప్రదేశాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.



## సీఎం రేవంత్ రెడ్డి గుట్ట పర్యటన

# నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్.. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టకు శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అధికారులు చేపట్టిన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట టెంపుల్ సిటీ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భద్రతా చర్యలు, పారిశుధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను పరిశీలించారు.అలాగే ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను సందర్శించి, అక్కడ చేపట్టిన సదుపాయాలను పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలకు సంబంధించిన మార్గదర్శకాలను అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.యాదగిరిగుట్టకు ముఖ్యమంత్రి రాకతో టెంపుల్ సిటీ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం



పాలకుర్తి, మే22(సాక్ష్యం): పాలకుర్తి మండలం ఇరవెన్న గ్రామానికి చెందిన శంకర్ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 50ఎస్త్ర ల బియ్యం, రెండువేల నగదు, నూనె అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బిర్రు సోమేశ్వర్, ముస్కు కేశవరావు, అనంతుల పురుషోత్తం, అనుముల మహేందర్, తోడుసు మల్లేష్, యార రాజు, ఏదునూరి మదార్, జక్కుల రాజు, బిర్రు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనపై యెన్నం శ్రీనివాస్ రెడ్డి విమర్శలు

## – ఫ్యూచర్ సిటీతో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం సాధిస్తామని వెల్లడి



**మహబూబ్‌నగర్, మే 22 ( సాక్ష్యం బ్యూరో )** సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పదేళ్లపాటు అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని ఆరోపించారు. అమెరికాకు వెళ్లి అక్కడ కూడా తెలంగాణ పరువును దిగజార్చేలా బీఆర్ఎస్ నేత హరీష్ రావు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రైజింగ్ విజన్--2047లో భాగంగానే భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అద్భుత నగర నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. ముంబై--నవీ ముంబై తరహాలో హైదరాబాద్‌కు సమీపంలో ఆధునిక ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని చెప్పారు. నోయిడా, గురుగ్రామ్‌ల తరహాలో అత్యాధునిక టెక్నాలజీ మహానగరంగా దీనిని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఫార్మా సిటీ కోసం సేకరించిన 13,500 ఎకరాల భూమికి అదనంగా మరో 30 వేల ఎకరాలతో భారీ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఏఐ, డిజిటల్ సర్వీసెస్, హెల్త్ అండ్ లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా, ఈవీ మ్యానుఫ్యాక్చరింగ్, టూరిజం, ఎడ్యుకేషన్ నాలెడ్జ్ హబ్‌లతో పాటు మొత్తం 12 ప్రత్యేక జోన్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ ద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామీణ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీతో పాటు జిల్లాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మచిలీపట్నం పోర్టును అనుసంధానించే గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టికి నిదర్శనమన్నారు. 250 కిలోమీటర్ల హైవేతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును రద్దు చేస్తామని హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ భవిష్యత్తును అడ్డుకునే ప్రయత్నమని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబ రాజకీయ ప్రయోజనాల కోసం యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. పెట్టుబడిదారులను భయపెట్టి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీని తిరస్కరించారని, పాదయాత్రలు, మోకాల యాత్రలు చేసినా ఆ పార్టీకి మళ్లీ ప్రజల్లో ఆదరణ రాదని యెన్నం శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో

# సంక్షేమ ఫలాలు ప్రతి పేద కుటుంబానికి చేరాలి

## – అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి







**మహబూబ్‌నగర్, మే 22 ( సాక్ష్యం బ్యూరో )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే "ప్రజల వద్దకే పాలన" లక్ష్యంతో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ద్వారా మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాలు, పట్టణాల్లో ప్రజలను నేరుగా కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించి, అర్హులైన వారికి పారదర్శకంగా ఫలాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌తో ప్రతి కుటుంబానికి నెలకు సుమారు రూ.1,136 ఆదా అవుతోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా ద్వారా రుణమాఫీ, రైతు బీమా కింద రైతు మరణిస్తే కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతంగా అమలవుతోందని, ప్రతి గ్రామంలో 10 నుంచి 15 మంది పేదలు ఇళ్లు నిర్మించుకుంటున్నారని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. జిల్లాలో కొత్తగా 1,06,000 రేషన్ కార్డులు మంజూరు చేసి, 96,000 క్వింటాళ్ల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి మండలం, నియోజకవర్గ స్థాయిలో 50 పడకల, 100 పడకల ఆసుపత్రులను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన, సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ క్లాసులు, డిజిటల్ బోర్డులు, ఆన్‌లైన్ తరగతులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని జూన్ 12 నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో "బడిబాట" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రారంభిస్తున్నామని చెప్పారు. జూన్ 2 తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు, కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ ఇన్సూరెన్స్ వంటి పథకాలు అమల్లోకి వస్తాయని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజీలు అందిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు ఇవ్వడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేసే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ రాష్ట్రంలో శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసై అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. రైతులు పండించే ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, విద్య, వ్యవసాయం తదితర శాఖల పథకాల వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో నిర్వహించే ప్రజా పాలన సమావేశాల ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ప్రజలందరూ సహకరించాలని కోరారు. మేయర్ గుమ్మాల మమత మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ చారిత్రాత్మక కార్యక్రమమని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలిగిందన్నారు. సమావేశంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి. అనిత మధుసూదన్ రెడ్డి, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాల్‌కోటి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డీఆర్వో రామ్‌రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**స్టాళ్ల ప్రదర్శన :**

సమావేశానికి ముందు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో వైద్య ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను సందర్శించి ప్రారంభించారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న పథకాలు, ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సబ్సిడీ పరికరాల వివరాలను స్టాళ్లలో ప్రదర్శించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్టాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆందోళన




**దేవరకొండ: మే 22 (సాక్ష్యం)** దేవరకొండ మండలం కొండ భీమనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్. పిలుపుమేరకు నిరసన కార్యక్రమం జరిగింది. పి ఎ సి ఎస్ చైర్మన్ పళ్ళ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన నాటి నుంచి రైతన్నల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడ్డాయి అని ఆయన అన్నారు కళ్ళలో ఉన్న వడ్లను పరిశీలించి ఆయన అక్కడున్నా రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యాన్ని తరలించేందుకు సరిపడా లారీలు అందుబాటు లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు రోజుల తరబడి పేరుకుపోతున్నాయని ఆయన అన్నారు రైతులకు తీసుకొచ్చిన వాటిలో అధికంగా తేమ నాణ్యత పేరుతో అనవసర కోతలు విధిస్తున్నారు కానీ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక గింజ కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు పంట వేసిన నాటి నుంచి పండించిన పంటను అమ్ముకునే వరకు రైతు అష్ట కష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు కాంటాలు సకాలంలో జరగకపోతే రైతు ఎండలో వర్షంలో వేచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు రైతుల అప్పుల పాలు అవుతున్నారూ అని అన్నారు. అకాల వర్షాల కారణంగా దానం తడిసిపోతున్న సరైన రక్షణ చర్యలు తీసుకోవడం లేదు అని ఆయన డిమాండ్ చేశారు రైతుల వడ్లలో తరుగు పేరిట మూడు కిలోలు ఐదు కిలోలు కోత నిలిపివేయాలని అని అన్నం పెట్టే రైతన్నను ఇబ్బందుల గురి చేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వి ఆర్ ఎస్ వి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు. బొడ్డుపల్లి కృష్ణ. సర్పంచులు పళ్ళ. శ్రీకాంత్ రెడ్డి. ఆడారపు హరికృష్ణ. తోటకూరి వెంకటయ్య. స్థానిక ఉపసర్పంచ్. కడారి సైదులు. ముదిగొండ సంజీవ. అప్పనాల తిరుమల్. గుండాల వెంకట్. ఇటుకల రాజు. బొడ్డుపల్లి ఏడుకొండలు. అచ్చయ్య. జక్కుల అంజి. కడారి శీను. జబ్బు ఉమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం

# నిర్వహిస్తున్న సరస్వతి నవరత్నమాల హారతి ప్రత్యక్ష ప్రసారం

## – జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ – భూపాలపల్లి, మే 22 :** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్నమాల హారతి సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రత్యక్ష ప్రసారం... జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల్లో భాగంగా ప్రతి రోజు కాశి పండితులచే నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి ప్రతి రోజు రాత్రి 7.30 గంటల నుండి దేశ, విదేశాల్లో నివసిస్తున్న భక్తులు వీక్షించడానికి వీలుగా సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకుసరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్నిప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ రోజు రాత్రి 7.30 గంటల నుండి నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి కాశీలో అత్యంత ప్రజాదరణ పొందిన గంగా హారతినిచ్చే పండితుల ద్వారా ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదాపు 45 నిమిషాల పాటు సాగే సరస్వతి నవరత్నమాల హారతిలో తొమ్మిది ప్రత్యేక హారతులను కాశీ పండితులు ఇస్తున్నారు. సరస్వతి నవరత్నమాల స్తోత్రం తొమ్మిది హారతులు ఓంకార హారతి – పాపాలు పోగొట్టి దీపంలా నిలబెడుతుంది. నాగ హారతి – సర్పదోషాన్ని పోగొట్టి సంతానాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందిపంచ హారతి – దీర్ఘాయుష్షును ఇస్తుంది. సూర్య హారతి– రోగాలను మాపి యోగశక్తిని, ఆరోగ్యాన్ని ఇస్తుంది. చంద్ర హారతి – పాడి పంటలను, దాంపత్య సౌఖ్యాన్ని, మన: శాంతినిస్తుంది. నంది హారతి– ధర్మ బుద్ధిని, కీర్తిని, భక్తిని, యుక్తిని, శక్తిని, విద్యా బుద్ధినిస్తుంది.

## సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా

# పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

## – జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ






**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ – భూపాలపల్లి, మే 22 :** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పుష్కరాలకు విచ్చేసే భక్తులు వినియోగించిన వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్స్‌లో వేయాలని ఆయన సూచించారు. పుష్కర ఘాట్లు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశుభ్రతను కాపాడడంలో భక్తులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పుష్కరాలను విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# రాయపర్తి మండల బీఆర్ఎస్ సమన్వయ కమిటీ చైర్మన్‌గా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

## – మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రకటన

## – రాయపర్తి బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం





**వర్ధన్నపేట డివిజన్, (రాయపర్తి), మే22,(సాక్ష్యం న్యూస్):** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ని రాయపర్తి మండల సమన్వయ కమిటీ చైర్మన్ గా నియమిస్తున్నట్లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం మండల పార్టీ కార్యాలయం లో ప్రకటించారు. దీంతో అక్కడ ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపినట్లైంది. ప్రతి గ్రామమం లో సేవకార్యక్రమాల్లో పాల్గొంటు పార్టీ కార్యకర్తలకు చెదోడువాదోడుగా ఉంటూ అందరికి అందుబాటులో ఉంటున్నా శ్రీనన్న సమన్వయ కమిటీ చైర్మన్ కావడం అభినందనీయంమని బీఆర్ఎస్ కార్యకర్తలు అంటున్నారు. చైర్మన్ తో పాటు సమన్వయ కమిటీ సభ్యులుగా రాయపర్తి మాజీ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, కొండూరు మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మాజీ సోషల్ మీడియా అధ్యక్షులు ఆశ్రఫ్ పాషాలను నియమించి నట్లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం తో మండల గురు తర బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు మండల పార్టీనాయకులకు ధన్యవాదములు తెలిపారు. తన పై ఉంచిన నమ్మకం తో వమ్ము చేయకుండా నూతన సమన్వయ కమిటీ సభ్యుల సహకారంతో మండలం లోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగిరేయడమే తమ లక్ష్యం అని అన్నారు. ఇప్పటికే తన వంతు సహకారంగా ప్రతి గ్రామం లో ఏదో విదంగా సహకారం అందిస్తున్నానని ఇకముందు కూడా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తానని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# జీలుగ విత్తనాలను పంపిణీ

– ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట డివిజన్ మే 22,(సాక్ష్యం న్యూస్ ):** పచ్చిరొట్ట ఎరువుగా జీలుగ విత్తనాలను రైతులు వాడుకొని భూసారాన్ని పెంచుకొవాలని , రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోని పంట దిగుబడి రైతులు సాధించాలని ఇల్లంద ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. శు క్రవారం వర్ధన్న పేట మండలం ఇల్లంద గ్రామం లో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో జీలుగ విత్తనాలను రైతులకు చైర్మన్ పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ...ఈ వానకాలం 2026-27 పంట సీజన్‌కు గాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగించే జీలుగు విత్తనాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50% సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వానకాలం పంట సీజన్ కు పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగించే జీలుగు విత్తనాలు రైతులకు పంపిణీ చేయడానికి మండలంలోని అన్ని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువుగా జీలుగు విత్తనాలు ఉపయోగించడం ద్వారా భూమి సారవంతమవుతుంది. పచ్చిరొట్ట ఎరువుగా జీలుగు విత్తనాలు ఉపయోగించడం వలన జీలుగు విత్తనాలు భూమికి నత్రజని మరియు ఇతర పోషకాలను అందిస్తాయి.తద్వారా పంట దిగుబడిని కూడా పెంచుతాయి కాబట్టి జీలుగు విత్తనాలు వాడడం ద్వారా భూమి యొక్క ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు రసాయనిక ఎరువుల అవసరాన్ని తగ్గిస్తాయన్నారు. 50% సబ్సిడీ తర్వాత 30 కిలోల బ్యాగు ధర రైతుకు రూ.2138/- అవుతుంది, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. రెండున్నర ఎకరాల వరకూ వరి సాగు చేసే రైతులకు ఒక్క బ్యాగు జీలుగు విత్తనాలు, ఆపైన సాగు చేసే వారికి రెండు బ్యాగులు అందించబడుతాయని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తనాలను సకాలంలో పొందగలరని రైతులు పచ్చిరొట్ట ఎరువు జీలుగు విత్తనాలను పొందేందుకు తమ పట్టాధార్ పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించి వారి నిర్ధారణ పొందిన అనంతరం విత్తనాలను పొందవచ్చని రైతులు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూమి సారవతాన్ని పెంచుకోవాలని రైతులకు సలహా ఇచ్చారు.ఈ కార్యక్రమములో ఇల్లంద సర్పంచ్ బేతి సాంబయ్య ఎఇఓ విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అడుప రాజు, ఇల్లంద ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి యాదగిరి , మాజీ ఎంపీటీసీ లు గోడిశాల శ్రీనివాస్, పెండ్యాల జ్యోతి రమేష్ , పల్లె పెంటయ్య, ఎండి లాథిప్ , వార్డు సభ్యులు తుళ్ల అనిల్, ఉట్ల సతేందర్ రెడ్డి, గుజ్జ దేవేందర్ , లెక్కల నాగిరెడ్డి, ఎర్రబెల్లి పెద్దన్న తది తరులు పాల్గొన్నారు.

### ఒక బీసీ బిడ్డ ఎదుగుతుంటే

# బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు

– చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

– మచ్చలేని నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,

వారి నాయకత్వంలో పనిచేస్తున్న మేమంతా నిజాయితీతో నిబద్ధతతో పనిచేస్తున్న వారం

– ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే ఖబర్దార్ ఊరుకోం



**చౌటుప్పల్ మే22 (సాక్ష్యం)** ఒక బీసీ బిడ్డ ఎదుగుతుంటే భీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు అని చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ రాజకీయంగా వారిని ఎదుర్కోలేక భీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒక బీసీ బిడ్డ ఎదుగుతుంటే భీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు అని పేర్కొన్నారు. పబ్బు రాజు గౌడ్ కష్టపడ్డి ఎదిగి ఆర్థికంగా బలపడి ఒక కారు కొంటే భీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక కుటిల బుద్ధిని చూపిస్తున్నారని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారి కుటిల బుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పచ్చ కామెర్లు వచ్చినోడుకి లోకం అంత పచ్చగా కన్పిస్తది అన్నట్టు భీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. వారి పార్టీ అధికారం లో ఉన్నపుడు అవినీతీ, అక్రమాలు చేస్తూ డబ్బే పరామవధిగా వ్యవహరించారు కాబట్టే, మేము కష్టపడి సంపాదించిన మీకు అలా అనిపియ్యడం లో ఆశ్చర్యం ఏమి లేదని ఎద్దేవ చేశారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిజాయితీగల నికార్సైన నాయకుడు మా యొక్క కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అవినీతికి తావు లేదు అని తెలీజజేస్తూ.. మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ భీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు.తన ఖర్చులతో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న మచ్చలేని నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీద, అయన ఆశయ సాధనలో సైనుకుడిగా పని చేస్తున్న నియోజకవర్గ నాయకులు పబ్బు రాజు గౌడ్ మీద సోషల్ మీడియాలో నిరధార,అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటు చర్య అని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము,ధైర్యం లేక మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు అని, మీ యొక్క పింక్ మీడియా ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన తెలంగాణ సమాజానికి, మునుగోడు ప్రజలకు రాజగోపాల్ రెడ్డి అంటే ఏంటో తెలుసు అని అన్నారు. ఇంకొకసారి ఇలాంటి పెయిడ్ చానెల్స్, పెయిడ్ అకౌంట్స్, పింక్ సోషల్ మీడియా నుండి అసత్య వార్తలను ప్రచారం చేస్తే బిఆర్ఎస్ నాయకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మండల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, మాజీ కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ పట్టణ అధ్యక్షుడు మోగుదాల రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

– రూరల్ ఎస్సై లక్ష్మయ్య


**మిర్యాలగూడ డివిజన్ మే 22 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య అన్నారు. తేదీ 22.05.2026 రోజు ఉదయం తక్కెలపాడు గ్రామ శివారులో గల పాలేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు పెట్రోలింగ్ సిబ్బంది తక్కెలపాడు గ్రామ శివారుకు వెళ్లేసరికి వారికి ఎదురుగా ఒక ట్రాక్టర్ దాని ట్రాలీ నిండా ఇసుక నింపుకొని రాగా పెట్రోలింగ్ సిబ్బంది అట్టి ట్రాక్టర్ ను ఆపి ట్రాక్టర్ డ్రైవర్ పేరు మరియు ట్రాక్టర్ యొక్క నెంబర్ వివరాలు పరిశీలించగా ట్రాక్టర్ డ్రైవర్ యొక్క పేరు దొంతగాని బిక్షం తండ్రి శ్రీరాములు నివాసం తకెల్లాపాడు అని అట్టి ట్రాక్టర్ నెంబరు టీఎస్ 05 ఎఫ్ సి 6591 మరియు నెంబర్ లేని ట్రాలీగా కలదు అట్టి ట్రాక్టరు ను పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చి ట్రాక్టర్ డ్రైవర్ పైన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని తెలిపారు.




### వావిలాల పంచాయతీ నిధుల

# వ్యవహారంపై నేడు విచారణకు రంగం సిద్ధం

**పాలకుర్తి, మే 22(సాక్ష్యం):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామపంచాయతీలో పంచాయతీ నిధుల వినియోగంపై వచ్చిన ఆరోపణలు ఇప్పుడు అధికార విచారణ దశకు చేరుకున్నాయి. గ్రామపంచాయతీ ఖాతాల్లో నమోదైన ఖర్చులు, బిల్లులు, అభివృద్ధి పనుల అమలు, నిధుల వినియోగంలో జరిగినట్లు ఆరోపణలు వెలుగులోకి రావడంతో మండల అభివృద్ధి అధికారి అధికారికంగా విచారణకు నోటీసు జారీ చేయడం గ్రామంలో చర్చనీయాంశమైంది. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు చేసిన ఫిర్యాదులు, "మేరీ పంచాయత్" యాప్‌లో నమోదైన ఖర్చుల వివరాలు, ఈ-గ్రామస్వరాజ్ రికార్డుల ఆధారంగా ఈ విచారణ చేపడుతున్నట్లు ఎంపీడీఓ పాలకుర్తి వారు స్పష్టంగా నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మే 23న శనివారం ఉదయం 11 గంటలకు వావిలాల గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ విచారణకు సంబంధిత సర్పంచ్, ఉ పసర్పంచ్, ప్రస్తుత మరియు బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, ఫిర్యాదుదారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా నగదు పుస్తకాలు, వౌచర్లు, బిల్లులు, తీర్మాన పత్రాలు, మస్టర్ రోల్స్, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, చెల్లింపుల రికార్డులు, "మేరీ పంచాయత్", ఈ-గ్రామస్వరాజ్ ఖర్చుల పూర్తి వివరాలు సమర్పించాలని సూచించారు.గ్రామాభివృద్ధి నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం డిజిటల్ పద్ధతుల్లో ఖర్చుల నమోదు చేపడుతున్న తరుణంలో, రికార్డుల్లో తేడాలు లేదా అనుమానాస్పద లావాదేవీలు బయటపడితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందనీ పేర్కొన్నారు. విచారణకు హాజరుకాకపోయినా, అవసరమైన పత్రాలు సమర్పించకపోయినా నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని మండల పరిషత్ అభివృద్ధి అధికారి హెచ్చరించడం గమనార్హం. ఈ విచారణను ఆదేశించిన ఎంపీడీఓ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని, గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై స్పష్టత రావడంతో పాటు, గ్రామస్థుల్లో నెలకొన్న అనుమానాలు నివృత్తి అయ్యేందుకు అవకాశముందని వార్డు సభ్యులు గ్రామంలో యువత భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా శాంతి భద్రతల విషయంలో తగిన విధంగా ఏర్పాటు చేయాలని, మీడియా ప్రతినిధుల సమక్షంలో విచారణ జరిపించాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు.



OFFICE OF THE MANDAL PANCHAYAT OFFICER,
MPP PALAKURTHY,JANGAON DISTRICT
NOTICE

Date:20.05.2025

Sub: PR & RD Department – Vavilala Gram Panchayat – Allegations regarding utilisation of Panchayat funds and expenditure entries in "Meri Panchayat" App – Enquiry scheduled – Reg.

It is to inform that certain complaints and allegations have been received regarding utilisation of Panchayat funds, expenditure entries, bills, and related administrative matters pertaining to Vavilala Gram Panchayat, as reported in public representations and other sources.

In this connection, an enquiry is proposed to be conducted to examine the facts, records, expenditure particulars, and connected documents relating to the matter.

Therefore, all the above concerned persons are hereby requested to attend the enquiry on 23-05-2026 at 11 AM at Vavilala Gram Panchayat Office, without fail.

Further, all concerned are instructed to bring the following relevant records/documents pertaining to the period under enquiry:

- Cash Book
- Vouchers and Bills
- Note Files
- Resolutions
- Muster Rolls
- Payment particulars
- Bank statements, if any
- Meri Panchayat / e-GramSwaraj expenditure details
- Any other connected records/documents

Failure to attend the enquiry or non-production of records/documents will be viewed seriously and further action will be initiated as per rules.

Mandal Panchayat Officer,
Palakurthy Mandal

### ప్రాణాంతకమైన అరుదైన "ప్లాసెంటా పర్‌క్రెటా"తో గర్భాశయం చీలిక కేసును

# యశోద హాస్పిటల్‌లో విజయవంతంగా చికిత్స చేశాం: గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోత్స్న




**చౌటుప్పల్ మే 22 (సాక్ష్యం)** ప్రాణాంతకమైన అరుదైన ప్లాసెంటా పర్క్రేటా తో గర్భాశయం చీలిక కేసును మలక్ పేట్ యశోద హాస్పిటల్ లో విజయవంతంగా చికిత్స చేసామని గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోత్స్న తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 9 హోటల్లో యశోద హాస్పిటల్ లో వైద్యురాలిగా విధులు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోత్స్న వారి యొక్క వైద్య బృందంతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.."ప్లాసెంటా పర్‌క్రెటా" అనేది అత్యంత అరుదైన మరియు ప్రాణాపాయకరమైన గర్భధారణ సంబంధిత అత్యవసర వ్యాధి అని పేర్కొన్నారు. ఈ వ్యాధిలో ప్లాసెంటా గర్భాశయ గోడను దాటి బయటకు పెరిగి గర్భాశయ చీలిక ఏర్పడుతుందని పేర్కొన్నారు. తద్వారా రోగికి తీవ్రమైన అంతర్గత రక్తస్రావం, హేమరేజిక్ షాక్, శ్వాసకోశ వైఫల్యం మరియు తల్లి ప్రాణాపాయానికి దారితీసే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. ఇటీవల 28 సంవత్సరాలు కలిగిన తీవ్రమైన కడుపు నొప్పి, గుండె దడ, వాంతుల భావన, తల తిరగడం మరియు శిశువు కదలికలు తగ్గిపోవడం వంటి సమస్యలతో మలక్ పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యవసరంగా చేరారు.అత్యవసరంగా నిర్వహించిన సీటీ స్కాన్ మరియు ఇతర పరీక్షల్లో:ప్లాసెంటా పర్‌క్రెటా వ్యాధి ఉన్నదని గ్రహించిన మేము, డాక్టర్ ఎం.వి. కన్సల్టెంట్ అబ్స్టెట్రిషన్ అండ్ గైనకాలజిస్ట్ ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్, అనస్తీషియా, జనరల్ మెడిసిన్, బ్లడ్ బ్యాంక్ నిపుణుల బృందంతో అత్యవసర చికిత్స చేయడం జరిగింది.రోగిని స్థిరపరచడానికిఐవీ ఫ్లూయిడ్స్, నోరాడ్రినలిన్ ఇన్ఫ్యూషన్ రక్తం మరియు రక్త ఉత్పత్తుల మార్పిడి ఐసీయూ పర్యవేక్షణ చేపట్టామని తెలిపారు.తర్వాత అత్యవసరంగా లాపరోటమీ,మృత శిశువు డెలివరీ, సర్వికల్ సెర్క్లేజ్ తొలగించడంతో జనరల్ అనస్తీషియా క్రింద విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.శస్త్రచికిత్స అనంతరం ఐసీయూలో వైద్య బృందంతో పర్యవేక్షించామని రోగిక్రమంగా కోలుకొని స్థిరస్థితికి చేరుకున్నారని తెలిపారు. రోగి ఆరోగ్యం మెరుగుపడడంతో డిశ్చార్జ్ చేశామని అన్నారు. ఇదంతా యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో ఉన్న అత్యాధునిక పరికరాలతో వైద్య బృందం అత్యుత్తమైన సేవలు అందించడంతో జరిగిందని పేర్కొన్నారు. ప్లాసెంటా పర్‌క్రెటా వంటి అత్యంత క్లిష్ట మరియు ప్రాణాపాయకర పరిస్థితిని సమయానికి గుర్తించి, విజయవంతంగా చికిత్స చేయడం ఆసుపత్రి నైపుణ్యానికి నిదర్శనం అని అన్నారు. ఆధునిక సాంకేతిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, అత్యవసర వైద్య సేవలు, సమగ్ర పోస్ట్-ఆపరేటివ్ పర్యవేక్షణ రోగి కోలుకోవడంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.వైద్య విధానాలతో హై రిస్క్ గర్భధారణలు మరియు క్లిష్ట అత్యవసర పరిస్థితులకు అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నామని,అత్యున్నత ప్రమాణాలతో సురక్షితమైన, నాణ్యమైన మరియు సమయోచిత వైద్య సేవలను అందించడంలో తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉ న్నామని వారు స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు 97057 71230 / 99499 98378 కు సంప్రదించగలరని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కళాధర్,యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ శశిధర్ రెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్, చిదుర శ్రీనివాస్,వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### డిండి వ్యవసాయ మార్కెట్‌లో

# తడిసి ముద్దవుతున్న పంట, కన్నీరు పెడుతున్న రైతన్నలు

– డిండి మండల భారాస మాజీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు



**డిండి. సాక్షం న్యూస్ :** రాష్ట్ర బి ఆర్ యస్ పార్టీ పిలుపు మేరకు నల్గొండ పార్టీ మాజీ అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ ఆదేశం మేరకు స్థానిక పార్టీ శ్రేణులతో స్థానిక మార్కెట్ యార్డ్ ను సందర్శించటం జరిగింది. ఈ సందర్భంగా డిండి లో గల స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్లు, రవాణా ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్ కమిటీ అధికారుల నిర్లక్ష్యం, రవాణా కాంట్రాక్టర్ల ఉదాసీనత వల్లే ఈ పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని డిండి మండల బి ఆర్ యస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు అన్నారు. ఆయన శుక్రవారం డిండి మార్కెట్ యార్డులో ఓపెన్ ప్లాట్‌ఫారాలపై ఉన్న వేలాది క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్దయింది. సరైన తార్పాలిన్లు అందుబాటులో లేకపోవడం, ఎగుమతి వేగంగా జరగకపోవడంతో రైతులు కళ్లముందే తమ పంట నీటిపాలు కావడం చూసి కన్నీరు మున్నీరవుతున్నారు. తడిసిన ధాన్యానికి రంగు మారి, మొలకలు వచ్చే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన చెందుతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పదుల సంఖ్యలో లారీల ధాన్యం.. వస్తున్నవి కానీ, రెండే లారీలు ప్రస్తుతం డిండి మార్కెట్ యార్డులో దాదాపు 30 లారీలకు సరిపడా భారీ మొత్తంలో ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి. రోజురోజుకూ రైతులు తెస్తున్న ధాన్యంతో మార్కెట్ కిక్కిరిసిపోతోంది. ఇంత పెద్ద మొత్తంలో ధాన్యం ఉన్నప్పటికీ, ఇక్కడి నుండి కేవలం రోజుకు 2 లేదా 3 లారీలలో మాత్రమే ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు న్యాయం చేయాలి అని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో మాధవరం శ్రీనివాస రావు, ఎర్రగుంటపల్లి సర్పంచ్ మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బలముల తిరుపతయ్య,తండు చంద్రయ్య గౌడ్, ఎండీ రషీద్, గుర్రం సురేష్,సీమర్ల మల్లయ్య,మూడవత్ భాస్కర్,మల్లేపాకుల జయవర్ధన్, ఎండీ బాసీత్,గద్దర్ శ్రీను, తండు శ్రీనయ్య, పేట వెంకటయ్య, అంకల్,సభావాట్ రాములు,కాసుల శ్రీను,జరుపుల భాస్కర్, రామావత్ బాలు, రామావత్ ధన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమిష్టి కృషి అవసరం

– డీజిల్ వినియోగాన్ని తగ్గిస్తూ యంత్రాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి

– ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి






**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ – భూపాలపల్లి, మే 22 :** భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో కేటీకే- ఓపెన్ కాస్ట్ – 3 ప్రాజెక్ట్ భూగర్భ గనిలో మల్టీ డిపార్ట్ మెంటల్ కార్యక్రమ సమావేశం ఘనంగా నిర్వహించారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 18వ తేదీ నుండి సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్ మెంటల్ సమావేశాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జరిగిన ఈ సమావేశానికి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న ఉ త్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు ప్రతి ఉద్యోగి సమిష్టిగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, తమ తమ స్థాయిలో సాధ్యమైనంత వరకు ఖర్చులను తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా డీజిల్ వినియోగాన్ని తగ్గిస్తూ యంత్రాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, యంత్రాలకు ఆయిల్ లీకేజీలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ అంకితభావంతో పని చేయాలని, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని, అధికారులు సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.

### అరుదైన వృక్ష,

# జీవ జాతులను రక్షించుకోవాలి

**కోదాడ మే 22,( సాక్ష్యం)**అరుదైన వృక్ష, జీవ జాతులను రక్షించుకోవాలని పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారుడు కొల్లు లక్ష్మీ నారాయణ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అశోక్ నగర్ వద్ద జాతీయ రహదారి వెంట ఉన్న ఆఫ్రికన్ జాతికి చెందిన "అదన్ సోనియా డిజిటేటా లీన్" అనే అరుదైన వృక్షం కు పూలమాల వేసారు. ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల నుండి ఈ అరుదైన వృక్షాన్ని సంరక్షించాలని కోరుతూ పత్రికల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నేటివరకూ ఆ చెటువైపు దృష్టి పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్, అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి వృక్ష ప్రాముఖ్యత తెలియచేస్తూ ప్రదర్శన బోర్డు ఏర్పాటు, వృక్షం చుట్టూ కంచె ఏర్పాటు , ట్రీ ట్రాన్స్లోకేషన్ వంటి సంరక్షించే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సామజిక ఉద్యమకారుడు సయ్యద్ బషీరుద్దీన్, యోగా శిక్షకులు కీతా శ్రీనివాస్, రియాజ్ పాల్గొన్నారు.






## వరుణ్ ఆరోన్ సహకారంతోనే..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని ఔట్ చేయడం తన కల అని, అది నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్) యువ పేసర్ సాకిబ్ హుస్సేన్ అన్నాడు. తమ బౌలింగ్ కోచ్ వరుణ్ ఆరోన్ సహకారంతోనే ఈ వికెట్ తీయగలిగానని తెలిపాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా శుక్రవారం ఉప్పల్ వేదికగా జరిగిన హైస్కోరింగ్ గేమ్‌లో సమష్టిగా రాణించిన ఆరెంజ్ ఆర్మీ 55 పరుగుల భారీ తేడాతో ఆర్‌సీబీని చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ(15)ని సాకిబ్ హుస్సేన్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో సాకిబ్ హుస్సేన్ 4 ఓవర్లలో 31 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీసాడు.ఈ మ్యాచ్ అనంతరం తన ప్రదర్శన గురించి మాట్లాడిన సాకిబ్ హుస్సేన్.. స్లోయర్ బాల్స్ గ్రిప్ అవ్వడంతో వాటినే తన అస్త్రంగా మార్చుకున్నానని తెలిపాడు. 'మా బౌలింగ్ కోచ్ వరుణ్ భాయ్ మాకు ఏం చెప్పారో.. దాన్ని అలాగే అమలు చేయడమే మా ప్లాన్. వికెట్ ఎలా ఉందో అర్థం చేసుకుని, దానికి తగ్గట్టుగా బౌలింగ్ చేయాలని ప్లాన్ చేసుకున్నాం. ముందుగా



చర్చించుకున్న వ్యూహాలనే నేను మైదానంలో అమలు చేశాను. వికెట్‌పై బంతి కొద్దిగా గ్రిప్ అయ్యింది. దాంతో నేను ఎక్కువగా స్లోయర్ బాల్స్ వేసాను. అవి పిచ్‌పై కాస్త ఆగి రావడంతో నా ప్లాన్ పక్కాగా వర్కవుట్ అయింది. విరాట్ కోహ్లీ వికెట్ తీయడాన్ని నేను చాలా ఎంజాయ్ చేశాను. ఎందుకంటే కోహ్లీని ఔట్ చేయాలనేది నా డ్రీమ్. పిచ్‌పై స్లోయర్ బాల్స్ బాగా గ్రిప్ అవుతున్నాయని వరుణ్ భాయ్ మాకు చెప్పారు. అందుకే ఆ ప్లాన్‌కే కట్టుబడి ఉంటే మంచి ఫలితం ఉంటుందని భావించాం. ప్రస్తుతం నా దృష్టి అంతా బౌలింగ్‌ను మరింత మెరుగుపరుచుకోవడం పైనే ఉంది. నేను ఎంత బాగా మెరుగైతే.. మా జట్టుకు అంత మంచి జరుగుతుంది.ప్లే ఆఫ్స్ చేరిన మాకు టైటిల్ గెలిచేందుకు ఇది మంచి అవకాశం. మేం మైదానంలో మా నూటికి నూరు శాతం శ్రమను పెడతాం. రాబోయే మ్యాచ్‌ల్లో చాలా బాగా రాణిస్తామని ఆశిస్తున్నాను.'అని సాకిబ్ హుస్సేన్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 255 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ(22 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లతో 56), ఇషాన్ కిషన్(46 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులతో 79), హెన్రీచ్ క్లాసెన్(24 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులతో 51) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు.



## బీహార్‌కు ఓ జట్టు ఉండాల్సిందే

ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. బిహార్‌కు చెందిన ఈ 15 ఏళ్ల కుర్రాడు సంచలన ఆటతో ఆకట్టుకుంటున్నాడు. ఇలాంటి ఆటగాడు వచ్చిన బిహార్‌కూ ఓ ఐపీఎల్ జట్టు ఉండాలని బిలియనీర్ అనిల్ అగర్వాల్ వెల్లడించారు. భారత్‌లోనే అతిపెద్ద కార్పొరేట్ సంస్థల్లో ఒకటైన వేదాంతా గ్రూప్‌నకు ఆయన ఛైర్మన్. పట్నాలో 1954లో ఆయన జన్మించారు. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టు వైరల్‌గా మారింది. బిహార్ నుంచి అద్భుతమైన క్రికెటర్లు వస్తున్నారని అందులో పేర్కొన్నారు. 'ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మాదిరిగా బిహార్ కూడా అద్భుతమైన జట్టును కలిగి ఉండటానికి అర్హత ఉందని మీకు అనిపించడం లేదా? బిహార్ గడ్డ ఎంతో మంది నాణ్యమైన క్రికెటర్లను దేశానికి అందించింది. పట్నాలో జన్మించిన ఇషాన్ కిషన్ వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించాడు. సమస్తిపుర్ నుంచి వచ్చిన వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ అరంగేట్రంలోనే రికార్డులు సృష్టించాడు. సకిబ్ హుస్సేన్ (ఎస్ఆర్‌హెచ్) గోపాల్‌గంజ్‌లోని ఓ సాధారణ కుటుంబానికి చెందిన ప్లేయర్. ఇలాంటివన్నీ చూసినప్పుడు నాకు ఒకటే అనిపించేది. ఎందుకు క్రికెట్‌లో బిహార్‌కు గుర్తింపు రావడం లేదు? బిహార్ యువత ప్రతి రంగంలోనూ రాణించేలా అవకాశాలు కల్పించడం. మన క్రీడాకారులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహం అందించేలా చేయడం నా చిరకాల స్వప్నం. బిహార్ నుంచి వచ్చే జట్టు ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుగా నిలుస్తుందన్న పూర్తి విశ్వాసం నాకుంది' అని అనిల్ అగర్వాల్ పోస్టు పెట్టారు. నాలుగేళ్ల కిందట రెండు ఫ్రాంచైజీలు అదనంగా వచ్చిన సంగతి తెలిసిందే. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ అడుగు పెట్టాయి. ఇప్పటికే ఐపీఎల్ మార్కెట్ విలువ భారీగా ఉంది. దీంతో కొత్త ఫ్రాంచైజీలకు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లు వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి ఒకటి, నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి ఒక ఫ్రాంచైజీకి అనుమతి ఇవ్వాలని పలువురు కోరారు. ఇప్పుడు బిహార్‌కు చెందిన బిలియనీర్ నేరుగా రంగంలోకి దిగడంతో ఐపీఎల్ మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ తేడాతో గెలుపు

### ఉప్పల్ స్టేడియంలో చెలరేగిన సన్‌రైజర్స్
### నిర్ణీత 20 ఓవర్లలో 255 పరుగుల భారీ స్కోర్

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ విజయంతో లీగ్ దశను ముగించినా క్వాలిఫయర్-1కు అర్హత సాధించలేకపోయింది. శుక్రవారం ఉప్పల్ మైదానం వేదికగా జరిగిన హైస్కోరింగ్ గేమ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 55 పరుగుల భారీ తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)ని ఓడించింది. ఈ గెలుపుతో 9 విజయాలతో 18 పాయింట్లు సాధించినా పాయింట్స్ టేబుల్‌లో టాప్-2 బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. పేలవ రన్‌రేట్ కారణంగా మూడో స్థానానికే పరిమితమైంది. దాంతో టేబుల్ టాపర్ ఆర్‌సీబీ, రన్నరప్ గుజరాత్ టైటాన్స్‌లు క్వాలిఫయర్-1కు అర్హత సాధించాయి. 90 పరుగుల తేడాతో ఆర్‌సీబీని ఓడించి ఉంటే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు టాప్-2 ప్లేస్ దక్కేది. కానీ 35 పరుగుల దూరంలో ఈ బెర్త్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ చేజార్చుకుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 255 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ(22 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లతో 56), ఇషాన్ కిషన్(46 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులతో 79), హెన్రీచ్ క్లాసెన్(24 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులతో 51) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. నితీష్ కుమార్ రెడ్డి(12 బంతుల్లో ఫోర్, 3 సిక్సులతో 29 నాటౌట్), ట్రావిస్ హెడ్(16 బంతుల్లో 5 ఫోర్లతో 26) దూకుడుగా ఆడారు. ఆర్‌సీబీ బౌలరలో రసీక్ సలామ్(2/55) రెండు వికెట్లు తీయగా.. సుయాష్ శర్మ(1/36), కృనాల్ పాండ్యా(1/24) చెరో వికెట్ పడగొట్టారు. ఆర్‌సీబీ ప్రధాన పేసర్లు భువనేశ్వర్ కుమార్(0/51), జోష్ హేజిల్ వుడ్(0/55) ధారళంగా పరుగులు సమర్పించుకున్నారు. అనంతరం ఆర్‌సీబీ 20 ఓవర్లలో 4 వికెట్లకు 200 పరుగులే చేసి ఓటమిపాలైంది. కెప్టెన్ రజత్ పాటిదార్(39 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. వెకంటేశ్ అయ్యర్(19 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 44), కృనాల్ పాండ్యా(31 బంతుల్లో 5 ఫోర్లతో 41 నాటౌట్) పర్వాలేదనిపించారు. విరాట్ కోహ్లీ(15), దేవదత్ పడిక్కల్(21) నిరాశపర్చారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో ఇషాన్ మలింగా(2/33) రెండు వికెట్లు తీయగా.. సాకిబ్ హుస్సేన్, ట్రావిస్ హెడ్‌లకు తలో వికెట్ దక్కింది.

## ఐపిఎల్‌కు విజయ్ శంకర్ టాటా

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌కు కూడా వీడ్కోలు పలుకుతున్నట్లు శుక్రవారం అధికారికంగా ప్రకటించాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన బీసీసీఐ, ఫ్యాన్స్, భారత క్రికెట్ జట్టుకు ధన్యవాదాలు తెలిపాడు. కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. 'క్రికెటే నా జీవితం. పదేళ్ల వయసులో మొదలైన క్రికెట్ ప్రయాణం 25 ఏళ్ల తర్వాత ఈ స్థాయికి చేరింది. టీమిండియాలో ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలోనే అత్యంత గర్వకారణమైన క్షణం' అని పేర్కొన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో తమిళనాడు తరఫున విజయ్ శంకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌తో పాటు, మీడియం పేస్ బౌలింగ్‌తో జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. ఈ నిలకడైన ఆటతీరే అతడికి జాతీయ జట్టులో చోటు సంపాదించి పెట్టింది. 2018లో శ్రీలంకలో జరిగిన నిదహాస్ ట్రోఫీ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన శంకర్.. ఆ తర్వాత వన్డేల్లోనూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. విజయ్ శంకర్ తన క్రికెట్ కెరీర్‌లో 12 వన్డేలు, 9 టీ20 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు.




విజయ్ శంకర్ కెరీర్‌లో అత్యంత కీలకమైన ఘట్టం 2019 వన్డే ప్రపంచ కప్. అప్పట్లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అంబటి రాయుడును పక్కన పెట్టి మరీ సెలక్టర్లు విజయ్ శంకర్‌ను ప్రపంచ కప్ జట్టులోకి ఎంపిక చేశారు. ఆ సమయంలో చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్.. అతడిని 'త్రీ డైమెన్షనల్' ప్లేయర్‌గా అభివర్ణించాడు. అప్పట్లో ఆ మాట క్రీడా వర్గాల్లో పెద్ద సంచలనంగా మారింది. ఆ టోర్నీలో విజయ్ పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో వేసిన తొలి బంతికే వికెట్ తీసి రికార్డు సృష్టించాడు. అయితే ఆ తర్వాత కాలి వేలి గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. ఆ తర్వాత జాతీయ జట్టులోనూ చోటు కోల్పోయాడు. ఐపీఎల్‌లో విజయ్ శంకర్ చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ముఖ్యంగా గుజరాత్ టైటాన్స్ జట్టు టైటిల్ గెలవడంలో, తర్వాతి సీజన్‌లో రన్నరప్‌గా నిలవడంలో విజయ్ శంకర్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరిగా సీఎస్కే తరఫున ప్రాతినిధ్యం వహించాడు. కాగా ఈ సీజన్‌లో అతడిని ఎవరూ కొనుగోలు చేయలేదు. దేశీయ క్రికెట్‌లో కూడా విజయ్ శంకర్ ప్రదర్శన ఆకట్టుకునేలా సాగింది. 77 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 4,253 పరుగులు, 13 సెంచరీలు నమోదు చేయడంతో పాటు 43 వికెట్లు పడగొట్టాడు. లిస్ట్-ఏ, టీ20 ఫార్మాట్లలోనూ బ్యాట్, బంతితో తన ముద్ర వేశాడు. ఇప్పుడు అతని కొత్త ప్రయాణం ఎలా ఉండబోతోందో చూడాల్సి ఉంది.

## టాప్ ప్లేస్‌ను కాపాడుకోవడమే లక్ష్యంగా బ్యాటింగ్

### ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటిదార్

సన్‌రైజర్స్ హైదరాబాద్ పై విజయం సాధించడం కంటే టాప్ ప్లేస్‌ను కాపాడుకోవడమే లక్ష్యంగా బ్యాటింగ్ చేశామని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్ అన్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ టాప్-5 బ్యాటర్లు అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో భారీ లక్ష్యాన్ని తమ ముందు ఉంచారని చెప్పాడు. బౌలింగ్‌లో స్లోయర్ బౌన్సర్లు, యార్కర్లతో తమను కట్టడి చేశారని ప్రశంసించాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా శుక్రవారం ఉప్పల్ వేదికగా జరిగిన హైస్కోరింగ్ గేమ్‌లో సమష్టిగా రాణించిన ఆరెంజ్ ఆర్మీ 55 పరుగుల భారీ తేడాతో ఆర్‌సీబీని చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ఓడినా మెరుగైన రన్‌రేట్ కారణంగా ఆర్‌సీబీ తమ అగ్రస్థానాన్ని పదిలంగా ఉంచుకొని క్వాలిఫయర్-1కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన రజత్ పాటిదార్.. 255 పరుగులు సమర్పించుకున్నప్పుడే తమ ఓటమి ఖాయమైందన్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ ఏం మారకున్నా.. స్లోయర్ బౌన్సర్లు ఆడటం చాలా కష్టమైందని తెలిపాడు. 'సన్‌రైజర్స్ హైదరాబాద్ మా ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. వారి టాప్-5 బ్యాటర్లు చాలా బాగా ఆడారు. తొలి ఇన్నింగ్స్‌లో వారు పూర్తి ఆధిపత్యం చెలాయించారు. మా బౌలర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు.రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ ఏ మాత్రం స్లోగా మారలేదు. కానీ స్లో బౌన్సర్లు వేసినప్పుడు బౌలర్లకు సహకారం లభించినట్లు అనిపించింది. సన్‌రైజర్స్ బౌలింగ్ బలం కూడా స్లో బౌన్సర్లు, యార్కర్లు వేయడమే. ఈ మ్యాచ్‌లో వారు ఆ ప్లాన్స్‌ను చాలా అద్భుతంగా అమలు చేశారు. ఈ మ్యాచ్ గెలుపు కంటే.. పాయింట్స్ టేబుల్‌లో టాప్ ప్లేస్‌ను నిలబెట్టుకోవడమే మా తొలి ప్రాధాన్యత. కానీ తొలి ఇన్నింగ్స్‌లోనే చాలా ఎక్కువ పరుగులు ఇచ్చేశాం. ఈ పిచ్‌పై 255 పరుగులు అనేది చాలా పెద్ద స్కోరు. ఆపై వారి ఐదుగురు బౌలర్లు స్లో బౌన్సర్లు, యార్కర్లను చాలా పర్ఫెక్ట్‌గా వేశారు.వాటిని బౌండరీలకు తరలించడం కష్టమైంది. సాధారణంగా హైదరాబాద్ వికెట్ బ్యాటింగ్‌కు చాలా బాగుంటుంది. కానీ బౌలర్లు పిచ్‌ను వాడుకుంటూ స్లో బౌన్సర్లు వేయడంతో పరుగులు చేయడం, భారీ షాట్లు కొట్టడం చాలా కష్టంగా మారింది'అని రజత్ పాటిదార్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 255 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ(22 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లతో 56), ఇషాన్ కిషన్(46 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులతో 79), హెన్రీచ్ క్లాసెన్(24 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులతో 51) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. ఆర్‌సీబీ బౌలరలో రసీక్ సలామ్(2/55) రెండు వికెట్లు తీయగా.. సుయాష్ శర్మ(1/36), కృనాల్ పాండ్యా(1/24) చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం ఆర్‌సీబీ 20 ఓవర్లలో 4 వికెట్లకు 200 పరుగులే చేసి ఓటమిపాలైంది. కెప్టెన్ రజత్ పాటిదార్(39 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. వెకంటేశ్ అయ్యర్(19 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 44), కృనాల్ పాండ్యా(31 బంతుల్లో 5 ఫోర్లతో 41 నాటౌట్) పర్వాలేదనిపించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో ఇషాన్ మలింగా(2/33) రెండు వికెట్లు తీయగా.. సాకిబ్ హుస్సేన్, ట్రావిస్ హెడ్‌లకు తలో వికెట్ దక్కింది.




## టాప్-2 ప్లేస్‌కు చేరలేకపోయాం

### హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) బ్యాటర్లు ఆచితూచి ఆడటంతోనే తమ జట్టు టాప్-2 ప్లేస్‌కు చేరలేకపోయిందని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. తమ బ్యాటర్లు భారీ స్కోర్ నమోదు చేసినా.. బౌలర్లు కొత్త ప్రయోగాలు చేసినా ఆర్‌సీబీ ఎలాంటి అవకాశం ఇవ్వలేదని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా శుక్రవారం ఉప్పల్ వేదికగా జరిగిన హైస్కోరింగ్ గేమ్‌లో సమష్టిగా రాణించిన ఆరెంజ్ ఆర్మీ 55 పరుగుల భారీ తేడాతో ఆర్‌సీబీని చిత్తు చేసింది. ఈ గెలుపుతో మొత్తం 9 విజయాలతో 18 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. పేలవ రన్‌రేట్ కారణంగా టాప్-2 ప్లేస్‌ను దక్కించుకోలేక తృటిలో క్వాలిఫయర్-1 ఆడే అవకాశాన్ని చేజార్చుకుంది. ఈ మ్యాచ్‌లో 90 పరుగుల తేడాతో ఆర్‌సీబీని ఓడించి ఉంటే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు టాప్-2 ప్లేస్ దక్కేది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన ప్యాట్ కమిన్స్.. టాప్-2 ప్లేస్ కోసం తమ సాయశక్తులా ప్రయత్నించామని తెలిపాడు. కానీ ఆర్‌సీబీ బ్యాటర్లు తెలివిగా బ్యాటింగ్ చేసి తమ అగ్రస్థానాన్ని కాపాడుకున్నారని చెప్పాడు. 'ఈ మ్యాచ్‌లో మేం భారీ స్కోర్ చేయడం అద్భుతంగా అనిపించింది. మా బ్యాటర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చారు. మా ఆటగాళ్లంతా సూపర్ ఫామ్‌లో ఉన్నారు. పాయింట్స్ టేబుల్‌లో టాప్-2 స్థానాల్లో నిలవాలంటే చాలా సమీకరణాలు మాకు అనుకూలంగా జరగాలని నాకు ముందే తెలుసు. కానీ మేం టాప్-2 ప్లేస్‌కు దగ్గరగా వచ్చి తృటిలో చేజార్చుకున్నాం. అయితే ఆర్‌సీబీ ఆటగాళ్లు నెట్‌రన్ రేట్ తగ్గకుండా జాగ్రత్తగా లెక్కలతో ఆడుతారని తెలుసు. అందుకే మేం బౌలింగ్‌లో వారిపై కొన్ని కొత్త ప్రయోగాలు చేశాం. ఏది ఏమైనా ఇది మాకు అతిపెద్ద విజయం. మా బౌలర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. నిజానికి నేను కూడా మా బౌలర్ల నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఇషాన్ మలింగా ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. అతను విభిన్నమైన వైవిధ్యాలతో బౌలింగ్ చేస్తున్నాడు.సాకిబ్ హుస్సేన్ కూడా అదరగొడుతున్నాడు. ఇలాంటి బౌలర్లు ఉండటం కెప్టెన్‌గా నాకు లభించిన వరమనే చెప్పాలి. ఎలిమినేటర్ మ్యాచ్‌కు ఇంకా 5 నుంచి 6 రోజుల సమయం ఉంది. మేం రెండు రోజులు బాగా విశ్రాంతి తీసుకుంటాం. ఆ తర్వాత ఎలిమినేటర్ వేదికకు చేరుకొని మా సాధనను ప్రారంభిస్తాం. మా ఆటగాళ్లకు ఆ మైదానం గురించి బాగా తెలుసు. కాబట్టి అక్కడికి వెళ్లి రాణిస్తాం. రెండు రోజుల్లో ఎలిమినేటర్‌లో మా ప్రత్యర్థి ఎవరా? అనేది క్లారిటీ వస్తుంది.'అని కమిన్స్ చెప్పుకొచ్చాడు.

# ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నూతన ఛైర్మన్, డైరెక్టర్స్ కు శుభాకాంక్షలు తెలిపిన టీఎఫ్ సీసీ ఛైర్మన్, నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్



ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు నూతనంగా నియమితులైన ఛైర్మన్, డైరెక్టర్స్ కు శుభాకాంక్షలు తెలిపారు టీఎఫ్ సీసీ ఛైర్మన్, నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్. ఛైర్మన్ పి.భరత్ భూషణ్, వైస్ ఛైర్మన్ చిక్కాల మెహర్ రమేష్ కుమార్, డైరెక్టర్లు చదలవాడ శ్రీనివాసరావు, సుమన్ తల్వార్, సాయిమాధవ్ బుర్రా, ఎస్. శివాజీ, శ్రీమతి వై. ఝాన్సీ, వివేక్ కూచిభొట్ల, వి. సముద్ర, మీర్.ఎస్, కందిమళ్ల సాంబశివరావు, ఏ. సత్యనారాయణ, ఎస్ వీ కృష్ణారెడ్డి, జీ. రాజ్ వెంకటేశ్వర యాదవ్, డి. సత్యనారాయణలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చిత్ర పరిశ్రమలో సుదీర్ఘ అనుభవం ఉన్న పి. భరత్ భూషణ్ ఆధ్వర్యంలో సినీ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోడా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు ఛైర్మన్ గా పి.భరత్ భూషన్ గారు నియమితులు కావడం సంతోషంగా ఉంది. ఆయన ఈ పదవికి అన్ని విధాలా అర్హులు. భరత్ భూషణ్ తెలుగు ఫిలించాంబర్ ప్రెసిడెంట్ గా వర్క్ చేశారు. డిస్ట్రిబ్యూషన్ రంగంలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నారు. ఆయన ఆధ్వర్యంలో సినీ పరిశ్రమ మరింతగా అభివృద్ధి చెందుతుందనే నమ్మకం ఉంది. భరత్ భూషణ్ గారు ఛైర్మన్ గా నియమితులు అయ్యాకే నంది అవార్డ్స్ రాబోతున్నాయి. ఈ కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహిస్తారని కోరుకుంటున్నా. అలాగే దాదాపు 700లకు పైగా చిత్రాల్లో నటించిన సుమన్ గారిని డైరెక్టర్ గా నియమించడం సంతోషకరం. ఆయనతో నాకు నిర్మాతగా, నటుడిగా ఎన్నో ఏళ్ల అనుబంధం ఉంది. ఇండస్ట్రీలో ఎలాంటి కాంట్రవర్సీ లేని యాక్టర్ సుమన్ గారు. నేటి భారతం, సితార, తరంగిణి, బావ బావమరిది వంటి ఎన్నో సూపర్ హిట్స్ ఇండస్ట్రీకి అందించారు. మనకు వెంకటేశ్వర స్వామి అంటే సుమన్ గారే గుర్తొస్తారు. సుమన్ గారు మరిన్ని మంచి మూవీస్ చేసి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నా. సినీ కార్మికులకు అండగా నిలబడే గొప్ప మనసున్న నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు గారు డైరెక్టర్ గా నియమితులు కావడం సంతోషంగా ఉంది. ఆయన చిత్రపురి కాలనీ బ్యాంక్ ఆక్షన్ కు వెళ్లకుండా కాపాడారు. కోవిడ్ టైమ్ లో సినీ కార్మికులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. నిర్మాతగా సుదీర్ఘ ప్రస్థానం సాగిస్తున్నారు. అలాగే ఎఫ్ డీసీ డైరెక్టర్ గా ఎంపికైన సాయి మాధవ్ బుర్రా పవర్ ఫుల్ సంభాషణలకు మారుపేరుగా నిలుస్తారు. నాకు మంచి మిత్రులు. అలాగే ఎఫ్ డీసీ వైస్ ఛైర్మన్ చిక్కాల మెహర్ రమేష్ కుమార్, డైరెక్టర్లు ఎస్. శివాజీ, శ్రీమతి వై. ఝాన్సీ, వివేక్ కూచిభొట్ల, వి. సముద్ర, మీర్.ఎస్, కందిమళ్ల సాంబశివరావు, ఏ. సత్యనారాయణ, ఎస్ వీ కృష్ణారెడ్డి, జీ. రాజ్ వెంకటేశ్వర యాదవ్, డి. సత్యనారాయణ...వీరందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తున్నా. వీళ్లంతా ఎలాంటి కాంట్రవర్సీ లేని వారు, నిజంగా ఈ పదవులకు అర్హులు. వీరి తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధిలో వీరంతా భాగస్వామ్యులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. వారికి తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ద్వారా పూర్తి సహకారం అందిస్తాం అన్నారు.



## వెంకీ కుడుముల వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్, న్యూ గై ఇన్ టౌన్ అనీష్, మహేష్ ఉప్పల, ఎస్. థమన్ 'ఇట్లు అర్జున' ఫస్ట్ సింగిల్ మే 28న రిలీజ్

స్టార్ డైరెక్టర్ వెంకీ కుడుముల తన నిర్మాణ సంస్థ వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తొలి చిత్రం 'ఇట్లు అర్జున'. "న్యూ గై ఇన్ టౌన్" అనీష్ హీరోగా పరిచయం అవుతుండగా, మహేష్ ఉప్పల దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌తోనే మంచి బజ్ క్రియేట్ చేసింది. అక్కినేని నాగార్జున ఇచ్చిన పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్ గ్లింప్స్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం విడుదలైన పోస్టర్లు, 'ఫైండింగ్ అర్జున' అనే స్పెషల్ వీడియో సినిమాపై మరింత ఆసక్తిని పెంచాయి. తాజాగా చిత్ర బృందం మ్యూజికల్ జర్నీకి శ్రీకారం చుడుతూ ఓ సరదా ప్రోమోను విడుదల చేసింది. పియానోపై ఓ ట్యూన్ వాయించేందుకు అనీష్ ప్రయత్నిస్తుండగా, మ్యూజిక్ సెన్సేషన్ 'ఓజీ" థమన్ ఎస్ కాఫీ మగ్ చేతిలో పట్టుకుని అతన్ని ఆసక్తిగా గమనిస్తుంటారు. ఆ తర్వాత ఇద్దరి మధ్య జరిగే ఫన్నీ సంభాషణ ఆకట్టుకుంటుంది. అనీష్ వాయిస్తున్న ట్యూన్‌ను చూసి సరదాగా ఆటపట్టించిన థమన్, అనంతరం తనదైన శైలిలో మ్యూజికల్ మ్యాజిక్‌ను రివిల్ చేశారు. ఆయన అందించిన సాఫ్ట్ మెలోడీ ఆకట్టుకుంటుంది. ఫస్ట్ సింగిల్‌ను మే 28న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో హీరో పాత్ర చెవిటి, మూగ యువకుడు కావడంతో సంగీతం కథలో మరింత కీలక పాత్ర పోషించనుంది. థమన్ సంగీతంలో రూపొందుతున్న ఈ ఆల్బమ్ సినిమా భావోద్వేగాలను మరింత బలంగా ప్రేక్షకులకు చేరవేయనుంది. ప్రోమోను బట్టి చూస్తే ఫస్ట్ సింగిల్ ఒక బ్యూటీఫుల్ మెలోడీగా సంగీత ప్రియులను అలరించనుంది.



## ఫీల్ గుడ్ ఎమోషన్‌తో రాబోతోన్న విజయ్ ఆంటోనీ 'నాన్న కుట్టి'

**ఫాదర్ అండ్ డాటర్ సెంటిమెంట్‌తో ము. మారన్ దర్శకత్వంలో విజయ్ ఆంటోనీ హీరోగా చేస్తున్న చిత్రం 'నాన్న కుట్టి'. యాక్షన్, కుటుంబ భావోద్వేగాలు, ఇంటెన్స్ డ్రామాగా ఈ మూవీని రూపొందిస్తున్నారు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని నిర్మాతగా ఈ సినిమా తెరకెక్కింది. ఈ మూవీకి సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ అధినేత రామంజనేయులు జవ్వాజీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.**

ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్–ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చిత్ర బృందం ఆగస్టులో ఈ చిత్రాన్ని ఘనంగా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఫుల్ ఇంటెన్స్ ఎమోషనల్ యాక్షన్ పాత్రలో విజయ్ ఆంటోనీ కనిపించనున్నారు. ఈ కథ తండ్రీకూతుళ్ల మధ్య ఉండే బంధాన్ని హైలైట్ చేస్తూ యాక్షన్ ప్రధానంగా ఈ మూవీని తెరకెక్కించారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో విజయ్ ఆంటోని కనిపిస్తున్న తీరు, రక్తంతో ఉన్న ఆ విధానం, ఆయన ఇంటెన్స్ లుక్స్ ఇవన్నీ కథ ఎంత డెప్త్‌గా ఉండబోతోందో చెప్పే ప్రయత్నం చేశారు. ఈ చిత్రంలో ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. రాజీవ్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా, విజయ్ ఆంటోనీ సంగీతం అందించడంతో పాటు ఎడిటర్‌గా కూడా వ్యవహరించారు. ఎ. రాజా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వర్తించారు. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, భావోద్వేగ కథనం, హృద్యమైన సంగీతం, ఆకట్టుకునే స్క్రీన్‌ప్లేతో 'నాన్న కుట్టి' చిత్రం రానుంది. ఈ చిత్రం ప్రేక్షకులకు ఉత్కంఠభరితమైన, భావోద్వేగభరితమైన, మరపురాని థియేట్రికల్ అనుభవాన్ని అందిస్తుందని చిత్ర బృందం విశ్వసిస్తోంది. తారాగణం: విజయ్ ఆంటోని, ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు

## మలయాళ సూపర్‌స్టార్స్, మమ్ముట్టి, మోహన్ లాల్ నటించిన పొలిటికల్ థ్రిల్లర్ 'పేట్రియాట్'.. జూన్ 5 నుంచి జీ5లో స్ట్రీమింగ్

జీ5 లో మలయాళ పొలిటికల్ థ్రిల్లర్ మూవీ 'పేట్రియాట్' జూన్ 5 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ప్రముఖ దర్శకుడు మహేష్ నారాయయణన్ తెరకెక్కించారు. 18 ఏళ్ల తర్వాత మలయాళ సినీ దిగ్గజాలు మమ్ముట్టి, మోహన్ లాల్ ఈ చిత్రంలో కలిసి నటించారు. నయనతార, ఫహాద్ ఫాజిల్, కున్‌చాకో బొబన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. పేట్రియాట్ మూవీ మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. గూఢచర్యం, రాజకీయాలు, టెక్నాలజీ, భావోద్వేగాలు, నాటకీయతలను కలిపి రూపొందించిన ఈ సినిమాలో అధికారం ఆధారంగా నడిచే వ్యవస్థలో నియంత్రణలేని నిఘా ఎంత ప్రమాదకరంగా మారుతుందో చూపించారు. కథలో ప్రధాన పాత్రధారి దేశ భద్రత కోసం ఒక అత్యాధునిక ప్రభుత్వ నిఘా వ్యవస్థను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాడు. కానీ ఆ వ్యవస్థను నిరపరాధ ప్రజలపై మోసం, బ్లాక్‌మెయిల్, నియంత్రణల కోసం వాడుతున్నారని తెలుసుకున్న తర్వాత అతని ఆలోచనలు పూర్తిగా మారిపోతాయి. నిఘా వ్యవస్థను రూపొందించటంతో కీలకంగా మారిన ఆ వ్యక్తే దానికి ఎదురు నిలుస్తాడు. తను నిజాన్ని బయటపెట్టడం దేశద్రోహమా? లేక నిజమైన దేశభక్తి చర్యనా? అనే ప్రశ్నలతో పోరాటం చేయాల్సి వస్తుంది. దేశభక్తి, దేశద్రోహం మధ్య ఉన్న సన్నని గీతను ఈ సినిమాలో అర్థవంతంగా, ఆసక్తికరంగా రూపొందించారు. పేట్రియాట్ మూవీలో భారతీయ సామాజిక, రాజకీయ నేపథ్యాన్ని ఆధారంగా తీసుకున్నప్పటికీ, నిఘా వ్యవస్థలు..ప్రైవసీ వంటి ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం ఉన్న అంశాలను స్పృశించేలా, భారీ కుట్ర, భావోద్వేగాలను నిండిన కథతో పేట్రియాట్ సినిమాను తెరకెక్కించారు. మమ్ముట్టి, మోహన్ లాల్, నయనతార, ఫహాద్ ఫాజిల్, కున్‌చాకొ బొబన్ స్క్రీన్ ప్రెజన్స్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచింది. వీరితో పాటు రేవతి, రాజీవ్ మీనన్, దర్శనా రాజేంద్రన్, జరీన్ సాహిబ్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఉత్కంఠభరితంగా, ఆలోచింపజేసేలా దర్శకుడు మహేష్ నారాయణన్ గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లేతో సినిమాను ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా.. దర్శకుడు మహేష్ నారాయణన్ మాట్లాడుతూ, "పేట్రియాట్ మూవీ మనం ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా తెరకెక్కించిన సినిమా. ప్రజలను రక్షించడానికి రూపొందించిన టెక్నాలజీనే చివరకు భయం, నియంత్రణకు ఆయుధంగా మారే పరిస్థితులను ఈ సినిమాలో చూపించాం. ఒకప్పుడు పూర్తిగా నమ్మిన వ్యవస్థ వల్ల కలిగే పరిణామాలను ఎదుర్కోవాల్సి వచ్చినప్పుడు ఆ వ్యక్తి పడే భావోద్వేగ సంఘర్షణ అనే అంశం నాకు బాగా నచ్చింది. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులందరూ మలయాళం జీ5లో పేట్రియాట్ మూవీ చూసి ఎంజాయ్ చేస్తారని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను'' అన్నారు. మమ్ముట్టి మాట్లాడుతూ "పేట్రియాట్ మూవీ ఎంతో ప్రత్యేకమైన సినిమా. భారీ



రేంజ్‌లో చేసిన మూవీ. రాజకీయ ఉత్కంఠ అనే అంశం మాత్రమే కాకుండా.. ఇది మనసాక్షి, బాధ్యత, ధైర్యం గురించి చెప్పే బలమైన మానవీయ కథ. ఈ సినిమా కఠినమైన ప్రశ్నలను లేవనెత్తుతూనే భావోద్వేగాలకు కనెక్ట్ అవుతుంటుంది. ప్రేక్షకులు దీన్ని మలయాళం జీ5లో చూసి ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నాను'' అన్నారు. మోహన్ లాల్ మాట్లాడుతూ '' పేట్రియాట్' ప్రస్తుతం మనం జీవిస్తున్న ప్రపంచం గురించి మాట్లాడే సినిమా. నిజం, అధికారం మధ్య జరిగే నిరంతర సంఘర్షణను ఆవిష్కరిస్తుంది. సినిమాటిక్‌గానే కాకుండా, సమకాలీనంగా కూడా అనిపించే చిత్రంలో భాగం కావడం ఎంతో ఉత్సాహంగా అనిపించింది. ఇలాంటి సినిమాలో ఎన్నో ఏళ్ల తర్వాత మమ్ముట్టితో మళ్లీ కలిసి నటించడం ప్రత్యేకమైన అనుభూతినిచ్చింది" అని తెలిపారు. జూన్ 5 నుంచి మలయాళ జీ5లో మలయాళం, తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కానున్న 'పేట్రియాట్' మూవీని మిస్ చేయకండి.

## స్టార్ డైరెక్టర్ వి.వి.వినాయక్ చేతుల మీదుగా "తక్షక" సినిమా పోస్టర్ లాంఛ్

మెగాస్టార్ చిరంజీవితో విశ్వంభర చిత్రాన్ని రూపొందిస్తున్న ప్రముఖ దర్శకుడు వశిష్ట మల్లిడి సోదరుడు కృష్ణ మల్లిడి దర్శకత్వం వహిస్తున్న సినిమా "తక్షక". ఈ చిత్రంలో కుశాల్ రాజు హీరోగా పరిచయమవుతున్నారు. ఎంఎస్ఆర్ క్రియేషన్స్ బ్యానర్ పై డా. లతా రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ డ్రామా కథతో రూపొందుతున్న "తక్షక" సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ ద్వారా రాబోతోంది. తాజాగా ఈ చిత్ర పోస్టర్ ను స్టార్ డైరెక్టర్ వి.వి.వినాయక్ లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వి.వి.వినాయక్ మాట్లాడుతూ – మల్లిడి సత్యనారాయణరెడ్డి గారి కుటుంబంతో నాకు ఎంతో అనుబంధం ఉంది. వారి కుటుంబం నుంచి దర్శకుడిగా మారుతున్నారు కృష్ణ మల్లిడి. చిన్నప్పటి నుంచి నాకు ఎంతో తెలిసిన కుర్రాడు కృష్ణ. ఫస్ట్ టైమ్ మూవీ డైరెక్ట్ చేస్తున్నాడు. కృష్ణ మల్లిడికి దర్శకుడిగా అవకాశం ఇచ్చిన నిర్మాత




డా.లతారాజు గారికి థ్యాంక్స్ చెబుతున్నాను. లతా రాజు గారి అబ్బాయి కుశాల్ రాజు ఈ చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నారు. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తమ అబ్బాయి హీరోగా నటిస్తున్న సినిమా కాబట్టి నిర్మాతగా లతా గారు కొత్త అయినా అన్నీ దగ్గరుండి చూసుకున్నారు. ఈ సినిమా విజయం సాధించి కుశాల్ రాజు హీరోగా పేరు తెచ్చుకోవాలి, అలాగే మా కృష్ణ పెద్ద దర్శకుడు కావాలని కోరుకుంటున్నా. ఈ మూవీ చాలా బాగుండాలి, ప్రేక్షకుల్ని ఆకట్టుకోవాలి. అన్నారు. ప్రొడ్యూసర్ డా. లతారాజు మాట్లాడుతూ – మా "తక్షక" సినిమా పోస్టర్ లాంఛ్ చేసిన వినాయక్ గారికి కృతజ్ఞతలు చెబుతున్నాం. ఆయన పేరులోనే విజయం ఉంది. సరికొత్త సైన్స్ ఫిక్షన్, మైథాలజీ అంశాలున్న చిత్రమిది. మహాభారత కాలం నుంచి నేటి వరకు వేల ఏళ్లుగా జరిగిన అద్భుతమైన సన్నివేశాలతో మా సినిమాలో ఉంటాయి. ప్రతి విషయంలో కేర్ తీసుకుంటూ, రీసెర్చ్ చేస్తూ ప్రేక్షకులందరినీ ఆకట్టుకునేలా చిత్రాన్ని రూపొందించారు మా డైరెక్టర్ కృష్ణ మల్లిడి. అలాగే మా చిత్రానికి ఫిల్లర్ లా నిలబడిన ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బాబీకి కృతజ్ఞతలు చెబుతున్నా. నాకు మోరల్ సపోర్ట్ గా మా అన్నయ్య డా.నరేంద్రనాథ్ రాజుకు థ్యాంక్స్. మా అబ్బాయి కుశాల్ రాజు గురించి చెప్పాలంటే సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. ప్రతి విషయం నేర్చుకుంటూ నటించాడు. మీ సపోర్ట్ మా మూవీకి ఉండాలని కోరుకుంటున్నా. అన్నారు. డైరెక్టర్ కృష్ణ మల్లిడి మాట్లాడుతూ – మా "తక్షక" మూవీ ఓపెనింగ్ వినాయక్ గారి చేతుల మీదుగానే జరిగింది. ఇప్పుడు పోస్టర్ లాంఛ్ కూడా ఆయనే చేయడం హ్యాపీగా ఉంది. ఈ సినిమా ఇంత త్వరగా కంప్లీట్ అయి డైరెక్టర్ గా నేను మీ ముందుకు రావడం ఎగ్జైటింగ్ గా ఉంది. సీజీ వర్క్ కంప్లీట్ చేసి ఒక గొప్ప మూవీని మీకు అందించబోతున్నాం. సినిమా సక్సెస్ మీద పూర్తి నమ్మకంతో ఉన్నాం. అన్నారు. హీరో కుశాల్ రాజు మాట్లాడుతూ – మా మూవీ ప్రతి ఈవెంట్ లో సపోర్ట్ చేస్తున్న డైరెక్టర్ వినాయక్ గారికి థ్యాంక్స్. వినాయక్ గారు మా మూవీ పోస్టర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. త్వరలోనే మా సినిమా ట్రైలర్ రిలీజ్ చేస్తాం. ఈ చిత్రం కోసం నేను, మా టీమ్ అంతా చాలా కష్టపడి పనిచేశాం. మా డైరెక్టర్ విజన్ కు హ్యాట్సాఫ్ చెబుతున్నా. మీరంతా మా సినిమాను ఇష్టపడతారని కోరుకుంటున్నా. అన్నారు.

## సూర్య కరుప్పు..రికార్డు కలెక్షన్లు

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందించారు.




Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/A2380